నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

మంగళవారం ఆగస్టు 06, 2024 www.navatelangana.com

వైద్య కళాశాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

త్వరలోనే వైద్యారోగ్య శాఖ మంత్రితో ఆసుపత్రి ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ డెస్క్



వైద్య కళాశాల, ఆసుపత్రి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశించారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో నిర్మాణం చేపడుతున్న జనరల్ ఆసుపత్రి, మెడికల్ కాలేజీని సందర్శించారు. కళాశాల, ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో చేపడుతున్న మౌళిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలోనే వైద్య కళాశాలలో బోధనలు కొనసాగేలా విద్యార్థులకు అవసరం అయ్యే అన్ని రకాల సదుపాయలాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్ చే పనులను పూర్తి స్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.త్వరలోనే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రిచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ఆసుప్రతి సూపరింటెండెంట్ డాక్టర్ పీ.గోపాల్ పాల్గొన్నారు.



అడవులతోనే మానవ మనుగడ

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

అబ్బాపురంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం అని, రాష్ట్రం అంతటా ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ములుగు మండలం అబ్బాపూర్ ఫారెస్ట్ బ్లాక్ వద్ద రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్‌లతో కలిసి ఈత చెట్ల మొక్కలను నాటారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించారు.అక్కడి నుండి రాలీ జెడ్పిహెచ్ఎస్ వరకు సాగింది. స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాసంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలతో సత్కరించి, సరిఫికేట్స్, మెమోంటోలు మంత్రి అందచేశారు.అనంతరం సీతక్క మాట్లాడుతూ వన సంరక్షణతోనే మానవత్వం రక్షణ ఉంటుందని, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి అడవులను కాపాడుకోవాలని మంత్రి కోరారు. గ్రామాలలో స్వచ్ఛ ధనం కార్యక్రమంతో పాటు గ్రామాలలో చెట్లను పెంచి పచ్చగా ఉంచుకోవాలని, అడవులతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ఆమె అన్నారు.స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీలో వివిధ పాఠశాల విద్యార్థులు, కళాకారులు, మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, వీరు ఇంటికి వెళ్లిన తరువాత ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహ సిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అబ్బాపూర్ అభివద్ధికి నిధులు కేటాయించాలని వినతి

అబ్బాపూర్ గ్రామ అభివద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు సోమవారం వినతిపత్రం అందించారు.వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్‌రెడ్డి, కిసాన్ సెన్ జిల్లా జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, మాజీ సర్పంచులు కైరు మొగిలి, తప్పట్ల మొగిలి, నల్లెల ఆనందం,ఎరుబటి పాపారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండ బిక్షపతి, గౌడ సంఘం అధ్యక్షుడు మోటపోతుల రఘుపతి పాల్గొన్నారు.

ఏటూరు నాగారం ఐటీడీఏ : మండల కేంద్రంలో ఐటిడిఏ హెచ్ఎంటిసి నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర ఏటూరునాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ డి.ఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్‌లతో కలిసి మంత్రి సీతక్క మొక్కలు నాటారు. అనంతరం అందరికీ పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమాపతి తహసీల్దార్ జగదీష్ ఎంపీడీవో రాజ్యలక్ష్మి స్థానిక పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఎంపీ ఓ కుమార్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరుస వడ్ల వెంకన్న అయ్యోబ్ అప్సర్ పాష దేవులపల్లి విజయకుమార్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహించారు. 163వ జాతీయ రహదారి వెంట స్వచ్ఛదనం పచ్చదనం వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

మంగపేట : జీవ కోటి మనుగడకు మూలమైన పకతిలో మమేకమై మానవుడు జీవించాలని మంగపేట పంచాయతీ కార్యదర్శి సురేష్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గ్రామస్తులు, జడ్పి పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి పర్యావరణ హితం కోరే పలు నినాదాలను చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కొమరగిరి సామ్రాజ్యం కేశవరావు, సిపిఎం జిల్లా నాయకులు ప్రసాద్ జడ్పి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశోధన పద్ధతులపై శిక్షణ తరగతులు

నవతెలంగాణ -తాడ్వాయి



శ్రీ సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ, ఇండియన్ పరిశోధన కేంద్రం శిక్షణ తరగతులు నేడు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ తరగతులు ఏడో తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు సెంటర్ డైరెక్టర్ కాక నర్సింగరావు, బిరు సాముండా యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రేగ రాజశేఖర్‌లు పేర్కొన్నారు. ఈ పరిశోధన తరగతులు ఆదివాసి పూర్వ మూలలపై రాతి చిత్రాలు, సింధు నాగరికత లిపి, గోండు వాన చరిత్ర కట్టడాలు, వేల్పు జాతరల చరిత్ర ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో పాటు 14సబ్జెక్టులపై జరగనున్నట్లు తెలిపారు. మొదటి రోజు సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ కోర్ని బెల్లి గణేష్ ప్రపంచ వ్యాప్త, భారత దేశ వ్యాప్త భౌగోళిక విస్తీర్ణం పీఠ భూములు, నదులు, అను సంధాన వ్యవస్థ దీనితో గల జియోగ్రాఫికల్‌గా గోండు వాన భూ భాగంతో గల సంబంధం తదితర అంశాలపై పరిశోధక విద్యార్థులకు జ్ఞానం అందించటం జరిగిందని తెలిపారు. రెండో సెషన్‌లో జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు గొత్తికోయ తెగ వ్యవస్థ పుట్టుక గోట్ల ఏర్పాటు పూర్వ చరిత్రపై వివరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మేడారం ట్రైబల్ మ్యూజియం క్యురేటర్ కుర్సం రవి, సెంటర్ సభ్యులు ఇర్పా ప్రభాకర్, కేంద్రీయ విశ్వవిద్యాలయం పూరవస్తు శాస్త్రం భాష శాస్త్రం విద్యార్థులు, రాష్ట్ర వ్యాప్త విద్యార్థులు పాల్గొన్నారు.



పర్వతగిరి ఎస్సైగా ప్రవీణ్

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి ఎస్సై గా బోగం ప్రవీణ్ సోమవారం పదవి బాధ్య తలు చేపట్టారు. ఈయన ఆత్మకూరు మండలంలో విధులు నిర్వర్తించి ఇక్క డకు బదిలీపై వచ్చారు. ఈ సద ర్భంగా ఎస్సైకి పోలీస్ సిబ్బంది స్వా గతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..?

ఆయకట్టు స్థిరీకరణ ఎప్పుడో..

ఇన్‌ఛార్జి మంత్రి సమీక్షపై అసంతృప్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో చిన్ననీటిపారుదలకు సంబంధించి పలు వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించినా, ఆ పనులు నేటికీ పూర్తికాక ఆయకట్టుకు సాగునీరందించని దుస్థితి నెలకొంది. జిల్లాలో మున్నేరు వాగుపై 7, వట్టివాగుపై 3చెక్‌డ్యామ్‌లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందుకు రూ.24.11కోట్ల నిధులు అవసరం కాగా, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. 10 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి టెండర్లు పిలిచి ఖరారు చేసి పనులను సైతం ప్రారంభించారు. నేటికీ ఈ పనులు మాత్రం పూర్తి కాకపోవడం గమనార్హం.10 చెక్ డ్యామ్‌లను నిర్మించడంతో 2,500ఎకరాలకు సాగు నీరందించాలని భావించారు. ఇప్పటి వరకు రూ.244.3 లక్షలను బిల్లులుగా కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఈ చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తయితే ఆయ కట్టును స్థిరీకరించే అవకాశం వస్తుందని రైతన్నలు భావించారు. ఈ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడం, ఈలోపు వర్షాకాలం రావడంతో పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. మున్నేరు వాగు, వట్టివాగులపై నేటికీ చెక్ డ్యామ్‌లు అసంపూర్తిగానే వున్నాయి. ఒకవైపు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నీటిపారుదల శాఖ అధికారుల అలక్ష్యంతో నిర్ణీతకాలంలో ఈ పనులను పూర్తి చేయలేక పోయారు. ఈ వర్షాకాలంలో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. దీంతో పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు మరింత సమయం కోరుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో కాంట్రాక్టర్లు మరింత గడువు ఇవ్వడానికి ఉన్నతాధికారులు వెసులుబాటు ఇచ్చే అవకాశముంది. చెక్‌డ్యామ్‌ల నిర్మాణమే కాకుండా, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల పరిస్థితి కూడా ఇదే దుస్థితిలో వున్నాయి. మొత్తం 4 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు ఏర్పాటు చేసి 1,418ఎకరాలకు సాగునీరందించాలని భావించారు. ఈ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇవ్వాల్సి వుంది. ప్రతిష్టాత్మకంగా వరంగల్ జిల్లాలో పనులు ప్రారంభించిన కోనాయమాకుల ఇరిగేషన్ స్కీమ్ నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చిన్ననీటిపారుదల విభాగం కింద నిర్మించిన పలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు గతంలో మూతపడ్డ పరిస్థితి లేకపోలేదు.



దృష్టిసారించని ప్రజాప్రతినిధులు

చిన్ననీటిపారుదల రంగంపై ప్రజాప్రతినిధులు సైతం దృష్టి సారించడం లేదు. నీటిపారుదల రంగంలో చేపట్టిన పనులు, పురోగతి, పనులకు అడ్డంకిగా మారిన పరిస్థితులను స్వయంగా పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆ దిశగా చొరవ తీసుకోవడం లేదు. నూతనంగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలంలో స్వయంగా క్షేత్ర సందర్శనలు చేయడంలో పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు వెనుకంజలోనే వున్నారన్న విమర్శలు లేకపోలేదు.

సమీక్షలతో పనుల్లో వేగం..

ప్రజాప్రతినిధులు రంగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచకపోతే పనులు సకాలంలో పూర్తయ్యే అవకాశం లేదు. మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు రానుండడంతో ఎన్నికల కోడ్‌తో పనులకు, నిధుల మంజూరుకు అవాంతరాలు ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు నియోజకవర్గాలవారీగా క్షేత్రస్థాయిలో పర్యటించి చిన్ననీటిపారుదలపై దృష్టిసారించాల్సిన అవసరముంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆకేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లను ఎమ్మెల్యే పరిశీలించాల్సి వుంది. కోనారెడ్డి చెరువుకు గతంలో గండి పడి నీరంతా వృదాగా పోయిన విషయం విదితమే. ఈ చెరువుపై ఎమ్మెల్యే దృష్టిసారించి అవసరమైన నిధులను మంజూరు చేయించి పనులను పూర్తి చేయాల్సి వుంది. అంతేకాదు.. మున్నేరువాగు, వట్టివాగులపై ఇప్పటికే నిర్మాణంలో వున్న చెక్‌డ్యామ్‌లపై ఎమ్మెల్యేలు దృష్టిసారించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

ప్రగతిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సమీక్షేది..?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శాఖలవారీగా సమీక్షా సమావేశం నిర్వహించకపోవడంతో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌లో పర్యటించి వెళ్లాక 15రోజుల్లో ఇన్‌ఛార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహిస్తారని ప్రకటించారు. ఇన్‌ఛార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని హైద్రాబాద్‌లో నిర్వహించారు. నియోజకవర్గాలవారీగా చాలా సమస్యలు ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తేలేకపోయామన్న భావనలో ఎమ్మెల్యేలు సైతం వుండడం గమనార్హం. ఇదిలావుంటే ఇప్పటికీ నియోజకవర్గాల్లో ప్రధాన సమస్యలపై కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అవగాహన తెచ్చుకోకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తితో వున్నారు. వరంగల్ నగరంలో నాలాలపై అవగాహన లేకుండా ఇష్టమొచ్చినట్టు నిర్ణయాలు తీసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. వరద నీరు ఎటువైపు నుండి ఎటు సులభంగా వెళ్తుందో కూడా తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం ఇబ్బందికరంగా మారింది. స్థానికులంతా వ్యతిరేకించినా ఎమ్మెల్యేలు అదేవిధంగా ముందుకుపోతుండడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శాస్త్రీయంగా అధ్యయనం చేయకుండా నిర్ణయాలు తీసుకుంటే తీవ్ర వ్యతిరేకతను ఎమ్మెల్యేలు చవిచూడాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యే అవకాశం లేకపోలేదు.

స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలందరూ పాల్గొనాలి

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

బల్దియాలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం లో ప్రజలం దరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు నిచ్చారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మునిసిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్, మేయర్ గుండు సుధారాణితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని మంత్రి ప్రారంభించారు. అంతకు ముందు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులతో కలిసి శ్రమదానంలో పాల్గొని చీపురు చేతబూని కార్యాలయ ఆవరణను పరిశుభ్రం చేయడమే కాకుండా వన మహోత్సవంలో భాగంగా ప్రధాన కార్యాలయ ముందు భాగం లో మొక్కల్ని నాటి నీరు పోశారు.స్వచ్ఛదన ప్రాధాన్యతను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా నుండి ఎంజీఎం చౌరస్తా వరకు కొనసాగింది అక్కడే సిబ్బంది మానవహారంగా ఏర్పడి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరోనా ముగిసిన తర్వాత వయసుతో సంబంధం లేని వ్యాధులు వస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో మరణాలు సంభవిస్తున్నాయని, ఆహారం ఆరోగ్యం విషయంలో అవ గాహన రాహిత్యం, పరిసరాల పరిశుభ్రంగా లేక పోవడం వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు సోకి చాలా మంది నిరుపేదలు పెద్ద పెద్ద హాస్పిటల్‌లలో అడ్మిట్ కావడం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్



మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తం గా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, మంత్రి వారి స్వీయ అటవీ శాఖకు చెందిన కార్యక్రమాన్ని తొలి సారి కార్పొరేషన్‌లో వన మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసి మొక్కలు నాటడం సంతోషంగా ఉందని, గ్రేటర్ పరిధికి సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు కార్పొరేషన్ ఆవరణ లో గల పరిపాలన భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తారని ఆశిస్తున్నట్లు మేయర్ తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ మాట్లాడుతూ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం నగరాలు పల్లెలు పరిశుభ్రంగా ఉండడం కోసమేనని,సీఎం ఇటీవల నగరంలో పర్యటించి అభివద్ధిని సమీక్షించారని ఇంతకు ముందు జరిగిన పనుల పురోగ తిని సమీక్షించడానికి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, ఇన్చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ శైలజ, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, హెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలస ఆదివాసీల సాగు భూములకు

హక్కు పత్రాలు కల్పించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కారం పుల్లయ్య

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిఆయా ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని బతుకుదెరువు కోసం ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న వారి సాగు భూములకు ప్రభుత్వం హక్కుపత్రాలు కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం గొంది రాజేష్ అధ్యక్షతన జరిగిన వలస ఆదివాసీల సమావేశంలో పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2004లో మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ ప్రాంతాల నుండి ఆదివాసి గోత్తి కోయ గిరిజనలు బ్రతుకు జీవుడా అంటూ ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసి 20ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. వారికి ఇంతవరకు హక్కు పత్రాలు ఏ ప్రభుత్వం కూడా కల్పించలేదన్నారు. దాన్ని అలసగా చేసుకున్న ఫారెస్ట్ శాఖ అధికారులు నిత్యం వారిపై దాడులకు పాల్పడుతూ హింసల గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వలస ఆదివాసీ మహిళలపై అత్యాచారయత్నం జరిగినా ఆ మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. గత ప్రభుత్వం వలస ఆదివాసీల కు హక్కుపత్రాలు ఇవ్వడం కుదరదని, వీరు ఎస్టీలు కాదని వీరిని తిరిగి చత్తిస్గడ్కు పంపియాలని గత ముఖ్యమంత్రి కుట్రలు పన్నిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వలస ఆదివాసీల పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని, పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన బిడ్డలందరికీ ఎస్టీ సర్టిఫికెట్లు ఇస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారన్నారు. ఆదిశగా గిరిజనుల ఓట్లు వేయించుకొని ప్రభుత్వం గెలిచి ఎనిమిది నెలలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పురోగతి



లేదన్నారు. వలస ఆదివాసి గుడాలలో ఫారెస్ట్ అధికారులు కందకాలు త్రవ్వి గిరిజనులపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. ఇటీవల కన్నాయిగూడెం మండలంలో తప్పుడు కేసులు పెట్టిన కారణంగా బద్దం లక్ష్మయ్య అనే గిరిజన రైతుఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని ఆదివాసి గిరిజన రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే వలస ఆదివాసులకు హక్కుపత్రాలు గిరిజన బిడ్డలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. వలస ఆదివాసీలందరూ వారి హక్కుల కొరకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, గ్యానం వాసు, రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్, గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, దామోదర్, కష్ణబాబు, వీరబాబు, రాజు, గంగయ్య రాము, ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గారు.. కాపాడండి సారు

బెంబేలెత్తిస్తున్న ఇసుక లారీలు

కిలో మీటర్ల మేర బారులు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మంగపేట

అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లాల్సిన ఓ అమ్మ, కుటుంబ పోషణ కోసం కూలీ పనికి వెళ్లే ఓ అయ్యా, చదువుల కోసం పాఠశాలకు వెళ్లే ఓ విద్యార్థి, విధులకు సమయానికి హాజరు కావాల్సిన ఉద్యోగి, అమ్మమ్మ ఇంటికి వెళ్లే మనవాళ్లు, ఆటో డ్రైవర్లు, బైకర్లు, బాటసారులు, పట్టణం వెళ్లాల్సిన పని ఉన్న ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఒకటే కోరుతున్నారు. అయ్యా కలెక్టర్ గారు.. మీరే కాపాడండి సారు అని వేడుకుంటున్నారు.

వివరాల్లోకి వెళితే.. మండలంలోని చుంచుపల్లి రైసింగ్ కాంట్రాక్టర్ల అత్యాశ, తీరని ఇసుక దాహం మండల ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. గుట్టలుగా తోడిన ఇసుకరాసులను ప్రధాన రహదారి పక్కనే భారీ ఎత్తున డంపింగ్ చేసి వందల కొద్ది లారీల్లో ఇసుకను తరలిస్తుండడంతో ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. ఇసుక లారీల వల్ల ప్రజలు ప్రమాదాల బారిన పడుతుండడంతో లారీల బెడద నుంచి తమను కలెక్టర్ గారే కాపాడాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లు నిబంధనలను తుంగలో తొక్కి ప్రధాన రహదారి పక్కనే భారీ స్థాయిలో ఇసుకను గుట్టలుగా డంపు చేయడమే కాకుండా లోడింగ్ కోసం వచ్చిన లారీలను సైతం ప్రధాన రహదారి పైనే నిలిపి లోడ్ చేస్తున్నారు. లోడ్ చేసిన లారీలను రోడ్డుకు ఒకవైపు నిలిపి ఉంచి ఇసుకను చదును చేస్తున్నారు. వీటికి తోడు ఇసుక లోడింగ్ కోసం వందలాదిగా తరలివచ్చిన లారీలను మండలంలోని బెస్తగూడెం గ్రామం నుంచి రమణక్కపేట వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర రోడ్డుకు మరోవైపు నిలిపి ఉంచుతున్నారు. ఫలితంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. రోడ్డు మొత్తం ఇసుక లారీలు కిక్కిరిసి ఉండడంతో మరో వాహనం ఆ దారిపై ప్రయాణించే అవకాశం లేకుండా పోతుంది. ముఖ్యంగా మంగపేట వైపు నుండి మణుగూరుకు, మణుగూరు నుండి మంగపేట వైపుకు వచ్చే వాహనదారులకు మండలంలోని రమణక్కపేట గ్రామం నుండి కొత్తబెస్తగూడెం వరకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



సుమారు 6కిలోమీటర్ల దూరం దాటడానికి 30నుంచి 45నిమిషాల సమయం పడుతుందని ఆటో డ్రైవర్లు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై ఇరువైపులా లారీలే ప్రయాణిస్తుండడంతో ఆర్టీసీ బస్సులు కూడా లారీల మధ్యలో ఇరుక్కుపోయి ఆలస్యం అవుతుంది. ట్రాఫిక్ సమస్య జఠిలమై గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచి ఉండాల్సి పరిస్థితులు నెలకొనడంతో బస్సు డ్రైవర్లు కండక్టర్లు బస్సు దిగి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. లారీ డ్రైవర్లు ఇష్టానుసారంగా రోడ్డుపై లారీల నిలుపుతుండడంతో ఇదేమిటని ప్రశ్నించిన వాహనదారులను డ్రైవర్లు ఇసుక క్వారీ నిర్వాహకులకు చెందిన మనుషులు దుర్భాషలాడుతున్నారని, ఆ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే బస్సులు, విధులకు వెళ్లే ఉద్యోగులు వివిధ పనులకు వెళ్లే కూలీ వాళ్లు సమయానికి తమ గమ్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ముఖ్యంగా కూలీలు తమ కూలీ పనులను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు ఇలాగే కొనసాగితే ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాపోతున్నారు. ఎలాంటి నష్టం వాటిళ్లకు ముందే అధికారులు మేల్కొని నిబంధనలు ఉల్లంఘించిన రైజింగ్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని ఇసుక లారీలను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల తీరుపై అసంతృప్తి

చుంచుపల్లి కేంద్రంగా జరుగుతున్న ఈ ఆకత్యాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్న అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులతో పాటు మండల పర్యటనకు వస్తున్న జిల్లా స్థాయి అధికారులకు సైతం ఈ ట్రాఫిక్ సమస్య ఇసుక లారీల బెడద కనిపించక పోవడం ఆశ్చర్యంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇసుక లారీలతో మండలంలో బీభత్సం సృష్టిస్తున్న చుంచుపల్లి క్వారీ నిర్వాహలపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా

ఇసుక లారీల వల్ల ప్రమాదం జరిగి, ప్రాణ నష్టం జరిగితేనే అధికారులు పట్టించుకుంటారా ?. ఏ ప్రమాదం జరగముందే లారీల సమస్యను పరిష్కరించాలి. చుంచుపల్లి క్వారీ నుండి వందల సంఖ్యలో దూసుకు వస్తున్న లారీల వల్ల ఏటూరు నాగారం, బూర్గంపాడు ప్రధాన రహదారి ధ్వంసమై పోతుంది. రోడ్డుపై ప్రయాణమే కాదు నడవాలంటే కూడా భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. స్కూల్ బస్సుల్లో పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు భయ పడుతున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే రైజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.



కోడెల నరేష్ (జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్)

కలెక్టర్ స్పందించాలి

రైజింగ్ ఇసుక కాంట్రాక్టర్ల ఆగడాలను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై లారీలను నిలిపి యంత్రాలతో లోడ్ చేస్తున్నా ఏ అధికారి పట్టించుకోకపోవడంలో ఆంతర్యంతో అర్థం కావడం లేదు. స్థానిక అధికారులు తమ కళ్ల ముందు జరుగు తున్న ఈ ఘోరాన్ని అడ్డుకోలేకపోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక లారీలను నియంత్రించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.



జాగటి చిన్న (సీపీఐ(ఎం) మండల కార్యదర్శి)

స్వచ్ఛదనం-పచ్చదనంను విజయవంతం చేయండి

● 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ మహానగర పాలకసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు పిలుపునిచ్చారు. సోమవారం న్యూ శాయంపేట జంక్షన్‌లో స్వచ్ఛదనం -పచ్చదనం అనే కార్యక్రమాన్ని మామిండ్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని మహానగరపాలక సంస్థ ఉద్యోగులతోపాటు డివిజన్ ప్రజలుకూడా స్వచ్ఛందంగా పాల్గొని డివిజన్ స్వచ్ఛదనం పచ్చదనంగా ఉండడానికి కృషి చేయాలని కోరారు. ప్రధానంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు డెంగ్యూ, చికెన్‌గునియా, మలేరియా లాంటివి రాకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ డిప్యూటీ ఈఈ, డివిజన్ స్పెషల్ ఆఫీసర్ ఎన్ రాజ్ కుమార్, లోకనాథం, వార్డ్ ఆఫీసర్ ఇంద్రసేన, జవాన్లు,ఆర్పీలు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు ముందు ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోల్తి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 11న జైగౌడఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగు జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్, జిల్లా అధ్యక్షులు నకరికంటి మోహన్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి మోహన్, గోపాజిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్లకొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీలు



నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో దామెర, వెంకటాపూర్, పసరుగొండ, సింగరాజుపల్లి, పులుకుర్తి, దమ్మన్నపేట, ఊరుగొండ, దుర్గంపేట, ఓబులాపూర్ మొదలైన అన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించి స్వచ్ఛదనం పరిసరాల పరిశుభ్రత గురించి, పచ్చదనం, ప్లాస్టిక్ నిషేధం మొదలైన అంశాలపై ప్రజలకు వివరిస్తూ ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎండి.ఖురేషి, గ్రామ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, వివోఏలు, ఆశావర్కర్, అంగన్వాడీ టీచర్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గట్లకానిపర్తిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తిలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెల్ నెస్ సెంటర్ డాక్టర్ అపర్ణ ఆరోగ్య శిబిరంలో 82 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. దళిత కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. మలేరియా ఆంటీ లార్వెల్ కార్యక్రమం కింద నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో మాలాతీయాన్ మందును స్ప్రే చేయించారు. వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ అపర్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో వెంకటేశ్వర వర్మ, సూపర్వైజర్లు భద్రయ్య, మల్లేశం, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, చలపతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-శాయంపేట

రైతుబీమాకు ఆగస్టు 5న గడువు ముగుస్తుండడంతో సోమవారం రైతు వేదికల వద్ద రైతులతో సందడి వాతావరణం నెలకొంది. మండల పరిధిలోని ప్రగతిసింగారం, శాయంపేట, పెద్దకోడపాక, గట్లకానిపర్తి గ్రామాలలోని రైతు వేదికలలో రైతుబీమా దరఖాస్తులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేశారు. చివరి రోజు ఒక్కొక్క రైతు వేదికలో 100కు పైగా దరఖాస్తులు వచ్చాయని ఏఈఓలు శివకుమార్, అహ్మద్ రజా తెలిపారు. రైతులు సమర్పించిన దరఖాస్తులను వెంటవెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారులు తెలిపారు.

తెలుగులో జీడి రమేష్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగ పీహెచ్‌డీ స్కాలర్ జీడి రమేష్‌కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జీడి రమేష్ 'కెకె రంగనాథాచార్యుల రచనలు-ఒక అధ్యయనం' అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఏటూరు జ్యోతి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. జనగామ జిల్లా చిల్పూర్ మండలంలని పల్లగుట్ట గ్రామానికి చెందిన డాక్టర్ జీడి రమేష్‌ను బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

బానోత్ స్వామికి డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

కేయూ తెలుగు విభాగ పరిశోధకుడు బానోత్ స్వామికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్ ప్రకటించారు డాక్టర్ బానోత్ స్వామి 'తెలంగాణా గిరిజన కథా-సంపుటాలు జన జీవన చిత్రణ' అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఎ.జ్యోతి పర్యవేక్షణలో పూర్తి చేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని దేవునితండాకు చెందిన డాక్టర్ బానోత్ స్వామిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు వేలేరు ఎస్సై ఏ సురేష్ సొమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయాని హెచ్చరించారు. కార్యక్రమంలో వేలేరు ఎస్సై తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల సమస్యలపై బీజేపీ ధర్నా

నవతెలంగాణ-హసుమకొండ డెస్క్

మండలంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెసరు విజయ చందర్‌రెడ్డి, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ నడికూడలో సొంతభవనంతోనే పోలీస్‌స్టేషన్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జు సత్యనారాయణరావు, కాచం గురు ప్రసాద్, మేకల రాజవీరు, దేవునిరి మేఘనాథ్, గోగుల రాజి రెడ్డి, మార్త రాజభద్రయ్య ముల్క ప్రసాద్, మార్తా బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పట్టని ప్రజా ప్రభుత్వం

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివద్ధికి,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పీడీఎస్‌యూ జాతీయ నాయకులు ఎస్.నాగేశ్వరరావు అన్నారు. విద్య రంగ సమస్యల పరిష్కారానికై సోమవారం ఛలోకలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధర్నా చేసిన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డికి అందించారు.

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-ఐనవోలు

ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పంతిని గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జెడ్పిహెచ్ఎస్‌లో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలో ఎస్సే రైటింగ్ రాత పరీక్షలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే డెంగీ, మలేరియా వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. గ్రామంలో విరివిగా చెట్లు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంతిని గ్రామ స్పెషల్ ఆఫీసర్, డిపిఓ, ఎంపిఓ డిఎల్‌ఓ, ఏపీఓ, గ్రామ సమైక్య మహిళా సంఘాలు, గ్రామస్తులు, విద్యార్తులు పాల్గొన్నారు.

శ్రామిక రాజ్యస్థాపనే సీపీఐ (ఎం) లక్ష్యం

● సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భారతదేశంలో ఒకశాతంగా ఉన్నటువంటి అపర కుబేరులు 99 శాతం శ్రామిక ప్రజానీకం సంపదను కొల్లగొడుతూ శ్రామిక ప్రజానీకం హక్కులను కాలరాస్తున్నారని శ్రామికులు ఐక్యమై శ్రామిక వర్గ రాజ్యాన్ని స్థాపించడమే సీపీఐ(ఎం) లక్ష్యమని సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. కాజీపేట మండలంలోని ఆర్‌ఈసీ దర్గా రోడ్డులో గల కనకదుర్గ కమ్యూనిటీ హాల్లో సీపీఐ (ఎం) హనుమకొండ జిల్లా శిక్షణ తరగతులు పార్టీ జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అధ్యక్షతన సోమవారం ప్రా రంభమయ్యాయి. ఈ సందర్భంగా మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్క్సిజం శ్రామిక వర్గ సిద్ధాంతమని, అది దోపిడీ చేసే బడాపెట్టుబడుదారుల గుట్టుని బట్టబయలు చేస్తూ దోపిడీకి గురవుతున్న టువంటి శ్రామిక ప్రజానీకాన్ని ఐక్యం చేస్తుందన్నారు. శ్రామిక ప్రజానీకం పెట్టుబడిదారీ ప్రపంచ దోపిడీ పద్ధతులని గ్రహించిన రోజు పెట్టుబడిదారుల కోటలన్నీ బీటలువారి శ్రామికరాజ్యాలే అధికారానికి తప్పక వస్తాయని అందుకు శ్రామిక వర్గాన్ని చైతన్యం చేయటమే సీపీఐ (ఎం) పార్టీ కార్యకర్తల లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

దేశంలో కుల సమాజంలో ఆర్థిక, సామాజిక దోపిడీ కలగలిసి ఉన్నాయని దోపిడీలేని సమాజాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి ఈ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మూఢవిశ్వాసాలను పెంచి, విద్వేష విష రాజకీయాలను ప్రజల్లో జొప్పించి శ్రామిక ప్రజానీకం సంపదను ఈ పదేళ్లలో 1 శాతం ఉన్న అపరకుబేరుల చేతిలో పెట్టే విధంగా బీజేపీ రాజకీయాలు చేసిందని లెక్కలతో సహా వివరించారు. మనువాద ముసుగులో ఆర్థిక దోపిడీ సాగిస్తున్నటువంటి బీజేపీ వైనాన్ని ప్రజలకు అర్థం చేయించాలని వారు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ప్రజలు కొంత అర్థం చేసుకోవడంతో బీజేపీ చావుతప్పి కన్నులు లొట్టపోయినచందంగా గెలిచిందన్నారు. రాబోయేరోజుల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సమస్త శ్రామిక ప్రజానీకం బీజేపీ దుష్టరాజకీయాలను అర్థం చేసుకుంటారన్నారు.

తరగతుల ప్రారంభానికి ముందు సీపీఐ (ఎం) జెండాను పార్టీ జిల్లా నాయకులు సారంపల్లి వాసుదేవరెడ్డి ఎగురవేసిన అనంతరం కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరదల్లో మరణించినటువంటి మృతులకు సంతా పా న్ని వారు ప్రకటించారు.

ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లివాసుదేవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.రాములు, జి.వెంకట్, దొగ్గేలా తిరుపతి, ఎల్.దీప, రాగుల రమేష్, కాడబోయిన లింగన్న, కాజీపేట మండలంనాయకులు ఓ.సాంబయ్య, జంపాల రమేష్, విమల,మదన్ చారి, కారు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

ఎన్‌సీసీ శిక్షనతో క్యాడేట్లలో క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు, ఫిజికల్ ఫిట్నెస్ పెరుగుతుందని 8వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రవికుమార్ రవి అన్నారు. వడ్డెపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)ను కల్నల్ రవికుమార్ రవి సోమవారం తనిఖీ చేసి కళాశాలలో ఎన్‌సీసీ విభాగంలో విద్యార్థులు పొందిన అడ్మిషన్లను, జరుగుతున్న శిక్షణను ఈ సంవత్సరం వచ్చినటు ఎన్‌సీసీ బిఎ ఫలితాలు, ఎన్‌సీసీ క్యాడేట్ల సోషల్ ఆక్టివిటీ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో అదృష్టం చేసుకుంటే తప్ప కళాశాలలో కొందరికి మాత్రమే ఎన్‌సీసీలో చేరే అవకాశం లభించిందని ఎన్‌సీసీ శిక్షణ ద్వారా క్యాడేట్లకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆర్మీ యూనిఫామ్ వేసుకునే అదృష్టం లభించినందుకు మీరందరూ ఉన్నతంగా ఫీల్ కావాలన్నారు. శిక్షణ ద్వారా క్యాడేట్లలో క్రమ శిక్షణతోపాటు నాయకత్వ లక్షణాలు, ఫిజికల్ ఫిట్నెస్, వెపన్ ట్రెనింగ్, మ్యాప్ రీడింగ్, అన్ని రకాల ఆర్మీ ట్రైనింగ్ శిక్షణ ఇవ్వడం తోపాటు యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు.

ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు ఆగస్టు చివరివారంలో ఉంటుందని పేర్కొన్నారు. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రవికుమార్ రవిని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, కళాశాల ఎన్‌సీసీ కేర్‌టేకర్ డాక్టర్ కల్పనలు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అలియా ఇటాలియన్ సుబేదారి మేజర్ రమణారావు, హవల్దార్ ధర్మరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, ఎన్‌సీసీ కేర్ టేకర్ డాక్టర్ కల్పన, సీనియర్, జూనియర్ అండర్ ఆఫీసర్‌లు అవంతి, దివ్య, ఎన్‌సీసీ క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో రోగ నిరోధక శక్తి పెంపు : తహశీల్దార్





నవతెలంగాణ-శాయంపేట

బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి నుండి వచ్చే ముర్రుపాలను తాగించడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తహశీల్దార్ సుభాషిని అన్నారు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో శాయంపేటలో నిర్వహించిన అవగాహన ర్యాలీలోమాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రత్నమాల, జ్యోత్స్న, పుష్ప, అరుణ, శ్వేత, రమ, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ముర్రుపాల తోనే బిడ్డకు పరిపుష్టి ,శ్రేయస్సు అని పరకాల సీడీపీఓ కే.స్వాతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం ముర్రు పాల ప్రాముఖ్యతను వివరిస్తూ మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీవోల సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతని ముర్రు పాల విశిష్టతని, పాలిచ్చే పద్ధతుల గురించి వివరించారు. గ్రామాల్లో పిల్లల తల్లులను ముర్రుపాల విశిష్టతను, పాలిచ్చే విధానం పద్ధతులను అవగాహన కల్పించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ సుపర్వైజర్ పద్మావతి , టీచర్లు, ఆయా లు ,ఆశా లు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమకొండ డెస్క్ : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నడికుడ మండల కేంద్రంలో 6 నెలల లోపు పిల్లల ఇంటికి అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో గృహ సందర్శన చేసి బిడ్డకు 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వలని, ఎలాంటి ద్రవ పదార్థాలు పిల్లలకు, బిడ్డకు పట్టించవద్దని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, హెచ్ వి సూపర్ వైజర్ ప్రశాంతి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మిలు తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్, హెల్త్ అసిస్టెంట్, వేణు, అలాగే తల్లులు పాల్గొన్నారు.

దళితబంధు నిధుల జమకు కృషి చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

దళిత బంధు లబ్ధిదారుల ఖాతాలో నిధులను వెంటనే జమ చేసేలా కృషి చేయాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగీల మహేష్ అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని స్థానిక స్వర్ణ గార్డెన్ లో దళితబంధు నియోజకవర్గ ఇంచార్జీ ఏకు కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ రెండవవిడత దళితబంధు నిధులు అసెంబ్లీ ఎన్నికలకోడ్‌తో లబ్ధిదారుల ఖాతాలో జమ కాలేదని సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసి విన్నవించగా నాలుగు రోజుల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ , శ్రీనివాస్, బాలనర్సు, కిష్టయ్య, అంజయ్య, దామోదర్‌లు పాల్గొన్నారు.

గొడ్డలితో దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెంచికలపేటలో ఉమ్మల్ల సందీప్‌పై గొడ్డలితో దాడిచేసిన ఘటనలో నిందితుడు ముదిగిరి రాజు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్ కు తరలించినట్టు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చైతన్య మాడ్రన్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరకాల 1995-96 బ్యాచ్ విద్యార్థులు హన్మకొండ లో గల ప్రెసిడెంట్ దాబాలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులకు పుష్పగుచ్చాలు, జ్ఞాపికలు అందించి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైతన్య మాడ్రన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు సాంబమూర్తి , పార్థసారథి , సుధాకర్ రెడ్డి , కొమురయ్య,సాంబయ్య ఉపేందర్, మహేందర్, శ్రీధర్, రాజేంద్రప్రసాద్, అరవింద్, మహేందర్, రజనీకాంత్, మంజూష తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ సర్ఫరాజుద్దీన్‌కు లయన్స్‌క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు



నవతెలంగాణ-హనుమకొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ప్రెసిడెంట్ లయన్ సర్ఫరాజుద్దీన్ మల్టిపుల్ లెవల్‌లో ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్నారు. సికింద్రాబాద్ కొంపల్లిలోని జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిదుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమసేవలు అందించడంతో పాటు, అవేర్‌నెస్ ప్రోగ్రాంలను నిర్వహించినందుకుగాను సయ్యద్ సర్ఫరాజుద్దీన్‌కు అవార్డు లభించింది. ఉత్తమ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హన్మకొండ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 21 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొమవారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 21వ వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా హనుమకొండ కేంద్రంలోని పబ్లిక్‌గార్డెన్‌అడ్డా వద్ద జెండా పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్మిక సంఘ సీనియర్ నాయకుడు కారం మదణ య్యతో జెండా ఆవిష్కరణ చేసి వారు భవన నిర్మాణ రంగాల కార్మికులకు శుభాకాంక్షలు తెలియచెశారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన భవన నిర్మాణ రాష్ట్ర కార్యదర్శి హనుమకొండ జిల్లా ఇంఛార్జి పంకెర్ల కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ మన భవననిర్మాణ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్నా అధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగానే రాష్ట్రంలో మన భవన నిర్మాణ రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జెండాపండుగ నిర్వహిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో బొచ్చు సుధాకర్, రాంచందర్, వెంకటేష్, సాంబయ్య ఆంధ్రమేస్త్రి, కౌసల్య,రవి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం









నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాధులు దరిచేరవని తహశీల్దార్, గ్రామస్పెషల్ ఆఫీసర్ సుభాషిని అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా ఆయా గ్రామాలలో గ్రామస్పెషల్‌ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో తహసిల్దార్ సుభాషిని మాట్లాడుతూ ఈనెల 5 నుండి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని, చెట్లతోనే పర్యావరణా న్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని మండల ప్రత్యేక అధికారి రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు 5 రోజుల పాటు స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని చేపడుతుందని అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను అధికారుల దష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సిడిపిఓ కే. స్వాతి, ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, హెచ్‌ఎంలు , అంగన్వాడీ టీచర్లు ,ఆయా లు వివోలు, ఎఎన్‌ఎంలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, ఎలుకతుర్తిలో జరిగిన ర్యాలీలో, పాల్గొన్న జడ్పీసీఈవో విద్యుల్లత, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జెడ్పిసీఈవో మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పరిశుభ్రత చేస్తూ, ప్రతి ఇంటి యజమాని ఆరు మొక్కలు నాటాలని సూచించారు.

హనుమకొండ డెస్క్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతో గ్రామాల రూప రేఖలు మారుతాయని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన పచ్చదనం-స్వచ్ఛతనం కార్యక్రమం ఈనెల 5 నుండి 9 వరకు అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించుటలో భాగంగా మండలంలోని వెలంపల్లి గ్రామంలో స్వచ్ఛదనం -పచ్చదనంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల రూపు రేఖలు మారాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్, స్వచ్ఛభారత్ ప్రతినిధి సంపత్, పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ, టీచర్లు విద్యార్థులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ 22వ వార్డులో...

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ షోద అనిత రామకృష్ణ అన్నారు .సోమవారం పట్టణంలోని 22వ వార్డు పరిధిలో స్వచ్ఛతనం పచ్చదనం ర్యాలీని అధికారులు, సిబ్బందితో నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, కౌన్సిలర్లు,అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ డెస్క్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దరిచేరవని నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు అన్నారు. ఐనవోలు మండలంలోని పెరుమాండ్లగూడెంలో గ్రామ ప్రత్యేక అధికారి పులి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సాయి కష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ఎలీషా, అంగన్వాడి టీచర్ జ్యోతి, సరోజన, వివో ఏ మంగ, కారోబార్ పిడుగు రాజు, ఎలిషా, అనిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల పీఏసీఎస్‌లో రెండో విడత రూ.69 లక్షలు రుణమాఫీ

పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్ రావు



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిష్టాత్మకంగా రైతులకు రెండవ విడత పంట రైతు రుణమాఫీ చేసిన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రూ.69,53,099 లక్షలు రైతు రుణమాఫీ జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రకటించారు. ఈసందర్భంగా సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీలో మొత్తం 4,529 మంది రైతులు సభ్యత్వం పొందగా, 298 మంది రైతులు పంట రుణాలు తీసుకున్నట్లుగా తెలిపారు. ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో 135 మంది రైతులకు రూ.72 లక్షలు రుణమాఫీ పొందినట్లుగా రెండవ విడత 77 మంది రైతులకు రూ.69,53,099 లక్షలు మాఫీ అయినట్లుగా తెలిపారు. అలాగే రుణఖాతాలు డబ్బులు చెల్లించి క్లోజ్ అయినా పెద్దతూండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు రూ.2,04,774 లక్షల రుణమాఫీ వర్తించినందున వారికి వచ్చిన మాఫీ సొమ్ము తిరిగి చెల్లించడం జరిగిందన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఈఓ సంతోష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని బీసీ సంఘ నాయ కులు భీమా నాధుని సత్యనా రాయణ అన్నారు. సోమ వారం మున్సి పాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ లను కలిసి పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అం దించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సి పాలిటీ పరిధిలో కోతులు, కుక్కలు అన్ని వార్డుల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాటి బెడదను పరిష్కరించాలని, వ్యాధుల నియంత్రణతో పాటు అన్ని వార్డులలో దోమల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన ప్రజలు పడుతున్నారని, పారిశు ధ్య కార్యక్రమాలు ఫాగ్ మిషన్ ద్వారా దోమల నియంత్రణ చర్యలు చేపట్టి వ్యాధులను నిర్మూలించాలని కోరారు.

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్..

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనని ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టగా ప్రతి అధికారి పాల్గొ నాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ మొదటి రోజే మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి సచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొనలేదు. చివరకు గ్రామ కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. ఏఎన్ఎం శైలజ, గ్రామపెద్దలు, ఆశావర్కర్ శారద గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మొదటి రోజే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈమంచి కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి అశ్రద్ధ కనపరచడం ఎంతవరకు సమంజసమని, అదేవిధంగా వర్షాకాలంలో బురదతో ఉండడంతో దోమలు ఈగలు వలన జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, సిబ్బందికి కూడా జీతాలు రావడంలేదని, పని చేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ బల్బులు కూడా పెట్టలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారి శ్రద్ధ తీసుకొని గ్రామాన్ని పట్టించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూపా లపల్లి మున్సి పాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ కోరారు. సోమ వారం 16వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చ దనం కార్యక్రమం నిర్వహి ంచారు. ఇంటింటికి, షాపులలో తిరుగుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకం, నిషేధం గురించి తడి పొడి చెత్త , ఇళ్లలో డబ్బాలలో పాత వస్తువులలో నీటి నిల్వ, దోమల నుండి రక్షణ బహిరంగ ప్రదేశాలలో చెత్తను తొలగించడం, వీధి కుక్కల బెడద తొలగి ంచడం, కరెంటు వైర్లకు చెట్లు అడ్డు తొలగడం, పాత నివాస స్థలాలను, పాడుబడ్డ ఇళ్లను వాటిపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, వార్డ్ ఆఫీసర్ నారాయణ మెప్మా అధికారి రాజేశ్వరి, అంగన్ వాడి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్చదనంపై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంపై విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వ్యాచరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ అవినాష్ పర్యవేక్షణలో తాడిచర్ల ఇంచార్జ్ కార్యదర్శి రాజు, జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పరిశుభ్రత, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రామిడి చాందిని, రెండవ బహుమతి అర్జున్ నారాయణ, మూడవ బహుమతి బండి అక్షితలు గెలు పొందడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి, ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప రాణి, రమేష్, నరేష్, భరత్ రెడ్డి, రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహన యజమానులందరూ వాహనాల రిజిస్ట్రేషన్ సత్వరమే చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 2079 వాహనాల యజమానులు వారి వాహనాల రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన కూడా వాహనాలను రోడ్లపై తిప్పుతున్నారని తెలిపారు. ఇది వాహన చట్టానికి వ్యతిరేకమని వీటి వలన వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా ప్రమాదాలకు అవకాశాలుంటాయన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ రెన్యూవల్ రుసుము విషయంలో రూ.30 లక్షలు ప్రభుత్వ ఖజానాకు రాబడి రావాల్సి ఉందన్నారు. జిల్లాలోని నాన్ ట్రాన్స్ పోర్ట్ వాహన యజమానులందరూ గమనించి సత్వరమే రెన్యూవల్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



తాడిచర్ల నుండి కొంపల్లి వరకు కేటీపీపీకి బొగ్గు రవాణాకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటులో భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో తాడిచర్ల నుండి కొంపల్లి వరకు కేటీపీపీకి బొగ్గు రవాణాకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియపై రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు 37 ఎకరాలు భూమి అవసరం కాగా ఇప్పటి వరకు 17 ఎకరాలు భూ సేకరణ పూర్తి అయిందని, మిగిలిన 18 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, సీఈ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులివ్వాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

పరిశ్రమల ఏర్పాటు కోసం చేసుకున్న దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్టిక్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పుటకు వివిధ శాఖల అనుమతులు కోరుచూ దరఖాస్తుదారులు చేసుకున్న దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమలు రావాలని, పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ శాఖల నుండి త్వరితగతిన అనుమతులను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గత సమావేశం నుండి నేటి వరకు జిల్లాలో 46 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు కోరుతూ దరఖాస్తులు చేసుకోగా 42 పరిశ్రమలకు అనుమతులు లభించాయని మిగిలిన 4 పరిశ్రమల అనుమతులు వివిధ దశలో పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వెంటనే వాటిని సమీక్షించి అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువత ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. టి ప్రైడ్ పథకం కింద ముగ్గురు దరఖాస్తుదారులకు రూ.11 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సిద్ధార్థరెడ్డి, టీజీఐఐసి మేనేజర్ నేనవత్ ప్రకాష్,



కర్మాగారాల శాఖ మేనేజర్ ఎస్.వెంకటరమణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 69 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు.



వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్కలు నాటి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణానికి, గ్రామపంచాయితీ ఆవరణలో సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని విద్యార్థులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గణపురం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వరకు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో, పట్టణాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. 5వ తేది నుండి ఈనెల 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజు వారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి ఇంట్లో కనీసం 6 మొక్కలు నాటాలని, ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని క్లోరోస్కోప్ ద్వారా త్రాగునీటి పరీక్షలు చేసి నాణ్యమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమం కేవలం 5 రోజుల పాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ సమిష్టిగా బాధ్యతతో పని చేసినప్పుడు ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీవో నరేష్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, ఎస్‌బీఎం కో-ఆర్డినేటర్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఏపీవో రాజు, టిఏలు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి, ఏపీఎం ఇమామ్ సీసీ బాబా తదితరులు పాల్గొన్నారు.

తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల:



తపాలశాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సబ్ డివిజన్ తపాల ఇన్స్పెక్టర్ రామకృష్ణ అన్నారు. సోమవారం, చిట్యాల మండలంలోని గోపాలపూర్ పోస్ట్ ఆఫీస్‌లో తపాలాశాఖ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా శాఖలో అనేక పథకాలు అధిక వడ్డీ పొదుపు పథకాలు, సుకన్య ఫిక్స్‌డ్ డిపాజిట్స్, ఇన్సూరెన్స్, PMSBY, PMJJABY, PMAPY, GAG పాలసీలు టాటా బజాజ్, నివభూపా, స్టార్, ఆదిత్య బిర్లా పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేస్తుందన్నారు. ఈ అవగాహసదస్సులో ఎంఓ నరేష్ చారి, ముఖ్య అధితులు గా మాజీ ఎంపీటీసీ, పీసారి సుశీల, మాజీ సర్పంచ్ రజిత, కార్యదర్శి రమ, బీపీఎంలు, మహేందర్, కార్తీక్, శ్రీనాద్, కమల్, సంధ్య, తిరుపతి, గోవర్ధన్, ఏబీపీఎంలు, చందు, విజయ, దయాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీముక్తీశ్వరస్వామి దేవస్థానంలో.. భక్తుల సందడి..

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో శ్రావణ మాసం మొదటి సోమ వారం సందర్భంగా శివనా మస్మరణతో భక్తులు సందడి చేశారు. ఆది దంపతులకు ప్రీతికరమైన శ్రావణమాసం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి ముందుగా త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, శుభానంధ అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి లక్ష బిల్వార్చన, ప్రత్యేక పూజలకు ప్రాధాన్యత ఏర్పడగా రెండో శుక్రవారం ముత్తయిదువలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తారు. స్వామి వారి దర్శనాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

కోటగుళ్ళకు శ్రావణమాస శోభ

భారీగా తరలివచ్చిన భక్తులు

నవతెలంగాణ-గణపురం




కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానిసహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు శ్రావణ మాస శోభ సంతరించుకుంది. శ్రావణమాస ప్రారంభం సోమ వారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అర్చకులు నాగరాజు ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నందీశ్వరునికి, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం, నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను, అమ్మవారి గాజులను అందజేశారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి తగ్గుతున్న వరద..

85 గేట్లు ఎత్తివేత..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ-మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. సోమవారం మేడిగడ్డ బ్యారేజీకి నాలుగు లక్షల ఆరువేల 510 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు అన్నారం బ్యారేజీకి నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో వదులుతున్నారు. వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు ఎలాంటి హెచ్చరిక జారీ చేయలేదు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద తాకిడి కొనసాగుతుంది.



స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిలర్ల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందన్నారు. కావున ఆయా వార్డులలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు, మురికి నీరు వెళ్ళు డ్రైనేజీ, కాలువలు మట్టితో ఉండకుండా మురికి నీరు సులువుగా వెళ్ళుట, వార్డులలో రోడ్డు వెంబడి మొక్కలు నాటుట వాటి సంరక్షణ తీసుకోవాలన్నారు. వర్షాకాలం నీటి వలన దోమల వల్ల వచ్చే వ్యాధులు వాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు




అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో కోతులు, కుక్కలు, పందులు బెడద ఉన్నందున వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులందరూ, కో-ఆప్షన్ సభ్యులు, కార్యాలయపు అధికారులు, వార్డు ఆఫీసర్లు మెప్మా రిసోర్స్ పర్సన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాలు

పాల్గొన్న ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు సోమవారం మండలంలోని స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారులు ఆయా గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులతో, గ్రామ కార్యదర్శులతో సంబంధిత గ్రామస్థాయి అధికారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతనం-పచ్చదనంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సేవలు నిర్వహించి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య కోరారు. బొమ్మపూర్‌లో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ఎల్కేశ్వరంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సూరారం బెగులూరులో ఎంపీవో ప్రసాద్, అంబటిపల్లి, బేగంపేటలో స్పెషల్ అధికారి సమ్మయ్య, కుదురుపల్లి, ఎడపల్లిలో స్పెషల్ అధికారి రవీందర్, అన్నారం, సెంటర్‌పల్లిలో స్పెషల్ అధికారి వినయ్, మదనపల్లి, పలువుల గ్రామాలలో ఆయా గ్రామాలకు చెందిన గ్రామ కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు ఐకెపి సిబ్బంది, వీవోలు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం గ్రామపంచాయతీలో..

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామపంచాయతీ లో సోమవారం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం లో భాగంగా కాళేశ్వరం గ్రామంలో జరిగిన స్వచ్ఛ- దనం పచ్చదనం కార్యక్రమ ర్యాలీ లో జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవి పాల్గొని ప్రజలు తప్పనిసరిగా మొక్కలు, తోటల పెంపకం చేయాలని పరిసరాల పరిశుభ్రత పాటించి,, డ్రైనేజ్ లలో చెత్త, ప్లాస్టిక్ తదితర చెత్త చెదారం వేయకుండా చూసుకొని మన పరిసరాల లో నీటి నిల్వలు లేకుండా చూసుకొని డ్రై డే పాటించాలని, లేనిచో దోమలు వృద్ధి చెంది సీసనల్ వ్యాధులు వస్తాయని, ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రమాదం కర వ్యాదులు, వాటి వల్ల పర్యావరణం దెబ్బతింటుందని కావున ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలను సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుస్మిత పీహెచ్ఎన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య, పంచాయతీ కార్యదర్శి సత్య నారాయణ, వైద్య సిబ్బంది, ఐకెపి సిబ్బంది, అంగన్‌వాడీటీచర్లు, ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

9వ తేదీ వరకు 'స్వచ్ఛదనం- పచ్చదనం' ప్రత్యేక కార్యక్రమాలు

నవతెలంగాణ-మల్హర్ రావు



స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సోమవారం నుంచి ప్రారంభించింది. ఈకార్యక్రమంలో భాగంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో సోమవారం మండల ఎంపిడిఓ శ్యాం సుందర్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రారంభించారు. 9వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వర్షాకాలం ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఇటీవల అన్నిశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి, దిశానిర్దేశం చేశారు.

పారిశుధ్యంపై ప్రధాన దృష్టి

వర్షాకాలం కావడంతో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారుతోంది. గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. ప్రతీ గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్లున్నా 90శాతానికి పైగా ఉపయోగించడం లేదు. డ్రైనేజీల్లో మురుగునీరు రోడ్లపై పారుతోంది. గతేడాది శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి చాలా వరకు కూల్చకుండా వదిలేశారు. ఇప్పటికీ అందులో నివాసం ఉంటున్నారు. భారీ వర్షాలొస్తే అధికారులు వారిని అప్రమత్తం చేయాల్సి ఉంటుంది. వర్షాకాలం లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. డ్రైనేజీల్లో పూడికతీత పూర్తిస్థాయిలో చేపట్టలేదు.

చేపట్టాల్సిన పనులు ఇవీ..

ఈనెల 5న ప్రజలకు స్వచ్ఛదనం- పచ్చదనం కా ర్యక్రమంపై అవగాహన కల్పించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, రోడ్లను శుభ్రం చేయాలి. ఇళ్లలోని చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్డుకు పంపించాలి. మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించాలి. 6వ తేదీన తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయాలి. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి. 7న గ్రామాల్లో ముంపు ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి. మంచినీటి సరఫరా వ్యవస్థల వద్ద మురుగునీరు లేకుండా చూడాలి. 8న ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి. గ్రామాల్లో జ్వర బాధితులపై సర్వే నిర్వహించాలి. వీధి కుక్కలను గుర్తించి యానిమల్ బర్త్ కంట్రోల్ కు తరలించాలి. ఇళ్లమధ్య నీరు నిలిస్తే ఆయిల్‌బాల్స్‌వేయాలి. 9న శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి, తొలగించాలి. రోడ్లకు ఇరువైపులా ఎండిపోయిన చెట్లను తొలగించాలి. మంగళవారం, శుక్రవారాలను డ్రైడేగా పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
మంగళవారం ఆగస్టు 6, 2024 www.navatelangana.com

పల్లెల్లో పచ్చదనం ప్రగతికి సోపానాలు

- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-జనగామ డెస్క్

పల్లెల్లో పచ్చదనం ప్రగతికి సోపానాలని, పల్లెల్లో స్వచ్ఛతనం పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ పిలుపునిచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పల్లె రూపురేఖలు సమూలంగా మార్చే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో డిఆర్డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి మొగులప్పతో కలిసి రోహిత్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని తెలిపారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని సూచించారు. రోజుకు ఒక ప్రత్యేకత ఉండేవిధంగా ప్రణాళికలను రూపొందించాలన్నారు, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, దోమల నివారణకు చర్యలు చేపట్టడం, గ్రామాలను పచ్చదనంగా ఉంచేందుకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అనంతరం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలతో పాటు కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసి భోజనాలను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఐసిడిఎస్ జిల్లా అధికారి, పాలకుర్తి ప్రత్యేక అధికారి జయంతి, ఆర్ఐ రాకేష్‌తో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సర్వీస్ పర్సన్స్ నియామకం పట్ల హర్షం

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు

నవతెలంగాణ-జనగామ డెస్క్



ప్రభుత్వ పాఠశాలలకు హామీ ఇచ్చిన ప్రకారం సర్వీస్ పర్సన్స్ నియామకాలకు , ఉచిత విద్యుత్తు కు చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు అన్నారు. సోమవారం బచ్చన్నపేటలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి అనంతరం మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు ఇవ్వడంతో పాటు ఉచిత విద్యుత్తు ,సర్వీస్ పర్సన్స్ నియామకాలు చేపట్టడం అభినందించదగిన విషయమని ఎన్నికల మానిఫెస్టో లో హామీ ఇచ్చిన సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ,ప్రయవేక్షణ అధికారుల పోస్ట్ ల కున్న కోర్ట్ అడ్డంకులను తొలగించి ఎంఈవో పోస్ట్ లను భర్తీ చేయాలని ,పెండింగులో ఉన్న డీఏలను ఇవ్వాలని, పే రివిజన్ కమిటీ రిపోర్ట్ ను తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు ,మల్టీ జోన్ 1,2 లో ప్రాధానోపాధ్యాయుల పోస్టుల ను భర్తీ చేయాలని కోరారు.

పాఠశాలలను సందర్శించిన వారిలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, కనకయ్య, జిల్లా కార్యదర్శి సుధీర్‌రెడ్డి, కోశాధికారి కనకయ్య, ఉపాధ్యక్షులు నర్సింహారావు, శ్రీనివాస్, సద్గుణా చారి, శ్రీనివాస్, శేకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులున్నా.. ఆగని సహాయనిధి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా.. నిరుపేదలకు అం దించే సీఎం సహాయనిధి, ఆడపిల్లలకు అందించే కళ్యాణ లక్ష్మీ ఆర్థికసాయం ఆగకుండా సాగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని 35మందికి కళ్యాణ లక్ష్మీ, 140మందికి సీఎం సహాయనిధి మొత్తంగా సుమారు రూ. 75లక్షల 50వేల విలువైన చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధి ఆడపిల్ల పెళ్ళి చేసి వారంలోపట ప్రభుత్వం అందించే కానుకకు దరఖాస్తు చేసుకుంటే నెల వ్యవధిలో కళ్యాణలక్ష్మీ సాయం అందుతుందని అన్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వవద్దని, అధికారులు ఎవరైనా ఖర్చులని అడిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాలకు గురైన పేదలకు సీఎం సహాయ నిధి పథకం అండగా నిలుస్తున్నదని అన్నారు. రూ.24కోట్ల వ్యయంతో నియోజక వర్గ స్థాయి డివిజనల్ కార్యాలయాల సముదాయానికి ప్రతిపాదనలను సీఎంకి పంపినట్లు పేర్కొన్నారు. ఒక నెలలోపట 100పడకల ఆసుపత్రితో పాటుగా అనుమతులు వస్తాయనే నమ్మకం ఉందని అన్నారు. గతంలో ఏం జరిగిందో ఏమోకానీ పదవులకు, పనులకు ప్రభుత్వ పథకాలకు సంబంధించి అధికారులు, పార్టీ ప్రతినిధులు అవినీతికి పాల్పడితే చర్యలేనని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని, ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలనే ఉద్దేశంతో, ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఏసిపి భీమ్ శర్మ, ఆర్ఐ రవీందర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

7న జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఆగస్టు 7న కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి చౌడేశ్వరి సోమవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుండి ర్యాలీ కలెక్టరేట్ కు చేరుకుంటుందని, ఆ తదుపరి వీఐపీల ప్రసంగాలు, చేనేత ప్రతిజ్ఞ, ప్రజ్ఞచూపించిన చేనేత కార్మికులకు సన్మానం, బహుమతుల అందజేత తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సీఐగా వేణు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నూతన సీఐగా గాండ్ల వేణు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో ఏసీపీ భీం శర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయ న విలేకరులతో మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

రఘునాథపల్లి సీఐగా శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్



రఘునాథపల్లి సీఐగా ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బంది, నాయకులు సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి శ్రీధర్ రావు, బొమ్మిశెట్టి బాలరాజు, గద్దమీది సురేశ్, పోలెపల్లి రంజిత్ రెడ్డి, మామిడాల లింగారెడ్డి, తీగల మహేందర్, ఎడవెల్లి మల్లారెడ్డి, భూక్య రమేష్ నాయక్, పాశం సురేశ్,మారబోయిన ఎల్లయ్య, తౌటి సునీల్, రంగు రమేష్, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం పకడ్బందీగా అమలు చేయాలి

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

రోజూవారి కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో, చాగల్‌గ్రామంలో స్వచ్ఛంద సంఘాల, విద్యార్థులు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి, పచ్చదనం, పరిశుభ్రత, పరిసరాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో వనమహోత్సవంలో భాగంగా మొక్కల్ని నాటారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ వెంకట్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఎంపీడీఓ మధు సూదన్, ఈఓ సత్యం, పంచాయితీ కార్యదర్శి లింగయ్య, ఏపీఎం కుమారస్వామి, ఏపీఓ ప్రేమయ్య, అంగన్వాడీ, ఆశాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ డెస్క్

జిల్లాలోని ప్రతీ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుంచి చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పల్లెలు, పట్టణాల్లో పరిశుభ్రతను, పచ్చదనాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమం ద్వారా చర్యలు చేపట్టారు. ఐదు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం ద్వారా ప్రణాళికాబద్ధంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. నా గ్రామం-నా గౌరవం అనే నినాదంతో పారిశుద్ధ్య, వనమహోత్సవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని యశ్వంతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కలెక్టర్ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, విద్యార్థులు, గ్రామ ప్రజలతో మమేకమై డప్పుదరువుల నడుమ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శామీర్‌పేట్ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం, శ్రమదానం కార్యక్రమాలు చేపట్టి, గ్రామ ప్రజలతో సమావేశమై మాట్లాడారు. గ్రామ పంచాయతీల ద్వారా వీధి కుక్కలను గుర్తించి, వాటిని పట్టుకొని, యానిమల్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం, నిబంధనలను అనుసరిస్తూ వాటికి రేబీస్ వ్యాక్సిన్ ఇస్తున్నట్లు, వీధి కుక్కల జనన నియంత్రణకు ఆపరేషన్స్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2500 జనాభా కలిగిన ఈ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఇప్పటివరకు 300 ఇళ్లలో విషజ్వరాల సర్వేను చేపట్టినట్లు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే ఆసుపత్రిలో చూపించుకోవాలని, మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించి సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని, అందుకు తగిన ఔషధాలు ఉపయోగించాలని సూచించారు.

పరిసరాలను, ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్తను సేకరించే వాహనాల్లో వేయాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని, కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ గ్రామానికి వచ్చినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, గ్రామ పంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. పిల్లలందరూ చేతుల పరిశుభ్రతపై జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ స్వరూప, ఇంచార్జీ జెడ్పీ సీఈవో సరిత, డీఎంఓ నరేందర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో తప్పదోవ పట్టిస్తున్న భూకబ్జాదారులు

- ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పట్టాలు ఇవ్వాలి
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

174 సర్వేనెంబర్‌లో అధికారుల నిర్లక్ష్యంతో భూకబ్జాదారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అండతో జిల్లా వైస్ చైర్మన్ గిరబోయిన అంజయ్య అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా పట్టా చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటే సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తిరిగి ప్రభుత్వమే స్వాధీన పరుచుకునేలా చేసినప్పటికీ రెవెన్యూ కోర్టు ప్రభుత్వ భూమి అని నిర్ధారించినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఇక్కడి తహశీల్దార్ ఫిబ్రవరిలో వచ్చిన రిపోర్టుకు అనుగుణంగా భూమిని స్వాధీనపరచుకొని కోర్టుకు చెప్పాల్సి ఉండగా తాత్సారం చేయడంతోనే తిరిగి భూ కబ్జాదారులు ఇది తమదేనని బెదిరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మండలంలో సుమారు 10 వేల కుటుంబాలు ఉంటాయని అందులో ఇక్కడ ప్రభుత్వ భూములు 800 కుటుంబాలు నివసిస్తున్నారన్నారు. వారికి దిమ్మతిరిగే విధంగా మేము కూడా జిల్లాలోని ప్రజా సంఘాలు మేధావులు వివిధ పార్టీల నాయకులకు వినతి పత్రం ఇచ్చామన్నారు. మొన్నటికి మొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు, అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సైతం వినతి పత్రాలు అందించమన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ శాసనసభ సమావేశాల్లోనూ కూడా బచ్చన్నపేట మండలంలో నెలకొన్న 174 సర్వే నెంబర్ పై మా పార్టీ ప్రతినిధులు ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి అక్కడ నివసిస్తున్న 800 కుటుంబాలకు పట్టాలు జారీ చేయాలని కోరారు. అలాగే మండలంలో 174 సర్వే నెంబర్లు 170 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని ఇప్పుడు మాత్రం తొమ్మిది ఎకరాలను గుర్తించామని ఇంకను అందులో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని మా దృష్టికి వచ్చిందని అలాంటి వాటిని వెలికి తీసి పోరాటం చేయడానికి సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు.

పట్టాలు వచ్చేదాకా పోరాటం : చుంచు విజేందర్, మండల ఇన్‌చార్జ్

ఈ సందర్భంగా మండల ఇన్చార్జి చుంచు విజేందర్ మాట్లాడుతూ 174 సర్వే నెంబర్లు ఉన్న భూమిని కాపాడి ప్రభుత్వానికి అప్పచెప్పేదాకా సిపిఎం పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. అలాగే మండలంలోని రోడ్ల సైడ్ కూడా ప్రభుత్వ ఉందని అధికారులు గుర్తించక పోవడంతో భూకబ్జా కోర్లు దర్జాగా కబ్జా చేస్తూ పట్టాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి చట్ట రీత్యా చర్యలు తీసుకునేదాకా సిపిఎం పార్టీ ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటుందన్నారు. ఇక్కడ వేసిన గుడిసె వాసులకు పట్టాలి ఇప్పించేవరక సిపిఎం పార్టీ నిద్రపోదని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట సమితి సభ్యులు పర్వతం నర్సింలు, ఇంజె ఎల్లయ్య, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ





నవతెలంగాణ-జనగామ డెస్క్

జఫర్‌గడ్ మండల కేంద్రంలో సోమవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో విరాళా సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయానాడ్ జిల్లాలో భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి గ్రామాలే కనుమరుగయ్యాయని తెలిపారు. ఇప్పటిదాకా 400 మంది చనిపోయారన్నారు. అలాంటి కుటుంబాలకు అండగా ఉండవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీపీఐ (ఎం) పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కేరళలో నిరాశ్రయులైన బాధితుల కోసం విరాళాలు చేపట్టి రూ. 4330లు విరాళాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల నాయకులు కాట సుధాకర్, యాతం సమ్మయ్య, నల్ల తీగల శ్రీనివాస్, నీరటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ డెస్క్ : బచ్చన్నపేట మండల కేంద్రంలోని సీపీఐ (ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం వయనాడులో వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బచ్చన్నపేట మండల కేంద్రంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో రూ.5051 లు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా విరివిగా విరాళాలు ఇచ్చినటువంటి ప్రజలకు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం)పార్టీ మండల కమిటీ సభ్యులు బండకింది బాల నారాయణ, బైరగోని బలరాములు, కంత్రి ఐలయ్య, నరసింహస్వామి, ప్రభాకర్, కే.కష్ణ, కే.విజయ్, కొలువూరు శ్రీలత, బందారపు నాగమణి, బందార పోచమ్మ, పస్తం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్



నియోజకవర్గంలో అవినీతి లేని పాలన అందించడమే ధ్యేయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 36 లక్షల 41వేల 76 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను, 111మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 27లక్షల 40 వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతి లేని పాలన అందించడమే ధ్యేయమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందని స్పష్టం చేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులను అందించ బోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. మండలంలో సమస్యలు ఏవైనా తన దష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం ఎంతో అవసరం

జనగామ ఏసీపీ పార్థసారథి

నవతెలంగాణ-జనగామ డెస్క్



సమాజంలో మానవ మనుగడకు పచ్చదనం స్వచ్ఛత ఎంతో అవసరమని జనగామ ఏసీపీ పార్థసారథి అన్నారు. సోమవారం ఏసీపీ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోజురోజుకు వాతావర ణంలో కార్బన్డయాక్సైడ్ పెరిగి ఆక్సిజన్ శాతం తగ్గు తుందన్నారు. మొక్కలు నాటి పెంచడం ద్వారా ఆక్సిజన్ శాతం వాతావరణంలో పెరిగే అవకాశం ఉంటుందన్నా రు. దీంతో మానవుని ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాట డమే కాకుండా వాటిని పెంచి వృక్షాలుగా చేయాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

ఆయిల్ ఫామ్ సాగుతో ఆర్థికంగా బలోపేతం కావాలి

కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-జనగామ డెస్క్



ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడే అవకాశం ఉన్నందున రాష్ట్రంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందని కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా యేల్లం ల గ్రామంలోని ఆయిల్ ఫామ్ నర్సరీని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగా మాట్లాడుతూ అయిల్ ఫామ్‌సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. ఎలాంటి వాతావరణంలోనైనా ఆయిల్ ఫామ్ సాగు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. సాగుకు మొక్కల పెంపకం కీలక దశ అని నర్సరీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 5 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. అనంతరం ఆయిల్ ఫెడ్ అధికారులతో ఆయిల్‌ఫామ్ విస్తరణ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి శ్రీధర్, ఉద్యాన అధికారి రవికాంత్, ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి సికె.రామకష్ణ, నర్సరీ ఇన్చార్జి రవళి, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్లు, ప్లాంట్ మానిటరింగ్ ఆఫీసర్లు, ఆపరేటర్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుటి దేవదానం బొట్ల శేఖర్

నవతెలంగాణ-జనగామ డెస్క్



జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ఎస్ఎంహెచ్ హాస్టల్స్ లోని సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుటి దేవదానం బొట్ల శేఖర్ లు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏవో రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ఎస్ఎం హెచ్ హాస్టల్‌లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజులు గా పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అధికారులను కలిసి సమస్యలను కేవీపీఎస్ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా తోడు దేవదానం, బొట్ల శేఖర్‌లు మాట్లాడుతూ జనగామలోని అన్ని హాస్టల్లో సర్వే నిర్వహించి సర్వేల్లో హాస్టల్స్ లో పెట్టే భోజనం సరిగా లేదన్నారు. పురుగుల అన్నం తినలేక విద్యార్థులు ఖాళీ కడుపుతో గడుపుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. మరుగుదొడ్లు సక్రమంగా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని అన్నారు. భోజనం కూడా సరిగ్గా లేక ఖాళీ కడుపుతో పడుకుంటున్నామని విద్యార్థులు బోరున విలపించినట్లు తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శులు మారపాక రమేష్ ఆరూరి కష్ణ, మహిళా కన్వీనర్లు ఎండి హతీయ సుల్తానా నక్క మంజుల తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మైదానం చెరువు తండా రామన్నగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి ఆదేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : సీడీపీవో

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని ఏడునుతుల గ్రామం తో పాటు మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్లలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టియడం చేయాలన్నారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పౌష్టికరమైన ఆహారం అందించడం జరుగుతుందని ఈ అంగన్వాడి సెంటర్లను గర్భిణీలు బాలింతలు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈనెల 7 వరకు జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్లు ఆయాలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

కుందారంలో తల్లి పాల వారోత్సవాలు

లింగాలఘనపురం : మండలం లోని కుందారం గ్రామములో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరళ దేవి, శాంత కుమారి, ఉమారాణి, ఎలేంద్ర,గర్భిణీలు బాలింతలు, తల్లులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని కడగుట్ట గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ ధారావత్ మోహన్ సీనియర్ టిఆర్ఎస్ కార్యకర్త భూక్య సీన్ నాయక్ లు అనారోగ్యానికి గురికాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీచైర్మన్ రాము, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు వెంకటనారాయణ ఆసిఫ్ ప్రేమ్ కుమార్ మంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంపై ర్యాలీలు

నవతెలంగాణ-జనగామ డెస్క్

స్వచ్ఛతనం పచ్చదనంపై బచ్చన్నపేట మండలంలోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థులు గ్రామాల కూడల్లు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన వచ్చే విధంగా ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించారు. సోమవారం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమాన్ని దిగ్విజయం చేసుకుంటూ గ్రామాలలో నేటి నుండి తొమ్మిదవ తారీకు వరకు మురికి కాలువలను శుభ్రం చేస్తూ, అలాగే పరిసరాలను శుభ్రం చేయాలని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అనిల్ రాజు, చక్రధర్ వివిధ గ్రామాల కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన ఏఎంసీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-జనగామ డెస్క్

బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కంకల సతీష్ కుమార్ ను నూతనంగా చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మండలంలోని కట్కూరు గ్రామవాసి నల్లనాగుల శ్వేతా వెంకటాచారి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలియసిజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ వెంకటాచారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు...

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రైతు వేదిక లో కేసముద్రం మండలానికి చెందిన 149 మంది లబ్దిదారులకు రూ. కోటి50లక్షల17వేల284 విలువైన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. గతంలో పరి పాలించిన పాలకులు రాష్ట్ర బడ్జెట్ ఖజానా మొత్తం ఖాళీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, తాసిల్దార్ దామోదర్, వ్యవసాయ అధికారి వెంకన్న, మాజీ సర్పంచ్, బండారు దయాకర్, ముదిగిరి సాంబయ్య, రావుల మురళి, బట్టు శ్రీనివాస్, గండి శ్రీనివాస్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భారత్ అగ్రిమాల్ ఫర్టిలైజర్ షాప్ ప్రారంభం

కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లిలో పోలు మురళి, ముదిగిరి కట్టయ్య, అశోక్, దాసరి సంపత్, గుగులోత్ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత్ అగ్రిమాల్ ఫెర్టిలైజర్ షాప్‌ను ఎమ్మెల్యే భూక్య ము రళినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు న్యాయమైన పురుగుల మందులను, విత్తనాలు, ఎరువులు ఇవ్వా లని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, దన్నసరి సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, బేరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, కదిరే సురేందర్, స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, వీరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలకు ఘనంగా సన్మాన వీడ్కోలు

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

బయ్యారం మండల అభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధుల- అధికారుల సహకారం మరువలేనిదని మాజీ ఎంపీపీ మౌనిక అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీ సీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల అభివద్ధికి ప్రతి ఒక్కరు తనవంతుగా సహకరించారని పేర్కొ న్నారు. ప్రజలకు శాయశక్తుల వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటాలి : రిసోర్స్ పర్సన్ గాయత్రి

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

ఎన్ఎఎస్-2024లో భౌతిక శాస్త్రంలో జిల్లాలో ప్రతిభ చాటాలని భౌతిక శాస్త్ర రిసోర్స్ పర్సన్లు పెద్దనపూడి గాయత్రి, బి సుధాకర్ సూచిం చారు. సోమవారం బయ్యారం మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో కోర్స్ డైరెక్టర్, పాఠశాల హెచ్ఎం దేవేంద్రచారి అధ్యక్షతన జరిగిన ఎన్ఎఎస్ ఒక్క రోజు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భౌతికశాస్త్రంలో ప్రతిభ చాటేలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

బయ్యారం మండలంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధి బాలాజీపేట గ్రామానికి చెందిన ఎర్రయ్య(28) అనే యువకుడు శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
వైద్యాధికారి రాంబాబు

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తీగలలేని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు అన్నారు. సోమవారం గూ డూరు మండలంలోని నాయకపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న 56 మందిని గుర్తించి రక్త నమూనాలు సేకరించారు. పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఎంపీహెచ్ఎస్, రమేష్, సుచిత్ర, ఎంహెచ్ వి దాసు, ఏఎన్ఎం వసుంధర పాల్గొన్నారు.

అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ యమున నేతృత్వంలో మండలంలోని ఏజెన్సీ గ్రామమైన మట్టెవాడ గ్రామపంచాయతీ బోరింగ్ తండాలో, మట్టెవాడ గ్రామంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలో 28మందికి, ఆశ్రమ పాఠశాలలో 28మందికి, బోరింగ్ తండాలో 42మందికి పరీక్షలు నిర్వ హించి మందులు అందజేశారు. నలుగురికి జ్వరాలు ఉండడంతో గుర్తించి రక్త నమూనాలు సేకరించారు. వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని వైద్య అధికారి సూచించారు. ఎంపీహెచ్ఎస్ వైద్యులు నరేష్‌కుమార్, ఆర్‌బీఎస్ కె డాక్టర్ శ్రీమన్నారాయణ, పీహెచ్ఎన్ మేరీ, హెచ్‌వి అరుణమ్మ, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఏఎన్ఎం కవిత పాల్గొన్నారు.

ప్రజలతోపాటు ప్రగతికి సైన్స్

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్ అని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఆర్‌వి ప్రసాద్‌రావు అన్నారు. సోమవారం జన విజ్ఞాన వేదిక మండల కార్యవర్గ సమావేశం గూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదంతో సమాజ అభివృద్ధికి, ప్రశ్నించే పరిశీలించే తత్వాన్ని నేర్పడమే జన విజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశమని అన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతి రేకంగా పోరాడాలని, ఆరోగ్య విషయాలలో వైద్య సిబ్బందిని సంప్రదిం చాలనిబ అనానరు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా వై శ్రీనివాసరావు, బి వెంకటేశ్వర్లు, సిహెచ్ జ్యోతి, బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా వి సురేష్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కవిత, సాధ్వీమణి, శ్రీను, రత్తు, కోశాధికారిగా వేముల రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు..

సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్‌లో హమాలీ వేల్పుల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి, కూతురు యమునను సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలు వేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించి చేయూతనిందించారు. అదే గ్రామానికి చెందిన గంగాపురం అశోక్ గౌడ్ మాతృమూర్తి సోమక్క ఇటీవల మరణిం చగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సమ్మిగౌడ్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, సట్ల నర్సయ్య, సంకేపల్లి నారాయణరెడ్డి, పోలె పల్లి వెంకట్ రెడ్డి, కత్తెరసాల శ్రీను వాస్, చిట్ల సంపత్, మాసాడి శ్రీనివాస్,చిట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయాలి : డీఈఓ

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కల్పించాలని డీఈఓ పి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని కేసముద్రం హై స్కూల్లో సోమవారం మండల స్థాయి జాతీయ సాధన ఎన్ఎఎస్ సర్వేపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాస్ విషయంలో ఈ సంవత్సరం రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. విద్యార్థులు ఏ విషయంలో వెనుకబడి ఉన్నారో గుర్తించి, విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. ఆర్పీలు 'న్యాస్'పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. రాజు, ఆర్పీలు గనె యాదగిరి, ఎన్నం భాస్కర్ ,ఎ.అశోక్, ఎం. సురేష్ నాయుడు, సిఆర్పి స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోమ్స్‌ను అదనపు కలెక్టర్ తనిఖీ...

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో బాలబాలికల రక్షణ సంరక్షణ చిల్డ్రన్ హోమ్స్‌ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ టోపో తనిఖీ చేశారు చేశారు. జిల్లాలోని బంజారా సేవా సమితి, ఆశా భవ న్, బాలసదనం(బాలికల) హోమ్స్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సంక్షేమ అధి కారిణి వరలక్ష్మి, జిల్లా సంక్షేమ సమితి చైర్ పర్సన్ నాగవాణి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ లక్ష్మి, ఇన్‌చార్జి జిల్లా బాలల పరిరక్షణ విభాగం వీరన్న తనిఖీ చేశారు. బాలబాలికలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో చిల్డ్రన్ హెూమ్ సూపరింటెండెంట్స్ ఉన్నారు.

కేరళ వాయనాడ్ వరద బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-గార్ల

కేరళ రాష్ట్రంలో కొండచరియలు విరిగిపడి ప్రకృతి వైపరీత్యానికి గురై మృతిచెందిన కుటుంబాలు, సర్వం కోల్పోయిన బాధితులకు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు షాపులలో వాయనాడ్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆకస్మికంగా కొండ చరియలు విరిగి పడటంతో వందలాది మంది మరణించారని, లక్షలాది మంది సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో మిగిలారని ఆవే



దన వ్యక్తం చేశారు. ప్రకృతి రాష్ట్రంగా పేరుగాంచిన కేరళ రాష్ట్రంలో నేడు వరదలలో మునిగి పోయిందని, ప్రకృతి విలయతాండవంతో ఆప్తులను కోల్పోయిన నిర్వాసితులు ఆపన్న హస్తం కోసం ఎదురు చేస్తున్న బాధితులకు అండగా నిలవడం అందరి బాధ్యత అన్నారు. వారికి తక్షణమే పునరావాసం కల్పించడానికి మానవతా దృక్పథంతో స్పందిం చి విరాళాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈ ఘటనను రాజకీయ కోణంలో చూడకుండా జాతీయ విపత్తుగా ప్రకటించి కేరళ రాష్ట్రం వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కె రామకృష్ణ, కోటయ్య, సాయి తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ : కేరళ వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ డి అజయ్ సారధిరెడ్డి కోరారు. కేరళలోని వాయనాడ్ ప్రాంతంలో మరణించి నిరాశ్రయులైన వారికోసం సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం విరాళాల సేకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలో చేపట్టారు. బి అజయ్ సారధిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేరళ వాయనాడ్ బాధితులను ప్రజలందరూ ఆదుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ.10 వేల కోట్లు అందించాలన్నారు. మానుకోట ప్రజలు ముందుకు వచ్చి వాయనాడ్ బాధితులను ఆదుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపడుతున్నామని అన్నారు. పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ మాలోతు రవీందర్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి మంద శంకర్ తండా శ్రీనాథ్ గుంటోజు రమేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్ !

- అధికారుల చొరవతో
- వాహనాల తొలగింపు : ఎస్సై తహర్ బాబా

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్ లో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు రావాలంటే స్టేషన్‌లో బెల్లం దుర్గంధంతో వెదజల్లుతున్న వాసనకు తట్టుకోలేక పిటిషన్ దారులు అనేక అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆకస్మికంగా వచ్చిన జిల్లా ఎస్పీ సుధీర్ రా



మ్‌నాథ్‌కేకన్, మరిపెడ పోలిస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సందర్శించారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు మరిపెడ సీఐ హతిరామ్ నాయక్ ఆధ్వర్యంలో స్టేషన్ లో విచ్చలవిడిగా పేరుకుపోయిన వాహనాలను తొలగించారు. దుర్వాసనతో వెదజల్లుతున్న బెల్లం ముద్దల వాహనాలను తొలగించినట్లు మరిపెడ ఎస్సై తెహర బాబా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ వస్తున్న పిటిషన్‌దారులు ఎవరి ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా రావాలని అన్నారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. అనవసరంగా పోలిస్‌స్టేషన్ చుట్టూ తిరగొద్దని, పిటిషన్ దారులకు సూచించారు.

అదుపుతప్పిన స్కూల్ బస్సు... త్రుటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూర్ మండల కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్‌కు చెందిన బస్సు మండలంలోని చీకటియపాలెం గ్రామంలో ఎక్కించుకొని స్కూలుకు వస్తుండగా చీకటాయపాలెం శివారులో అదుపు తప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. నాంచారి మడూర్ గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ సురేష్ మద్యం సేవించి రాష్ డ్రైవింగ్ చేయడంతో బస్సు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా పెను ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌ను అరెస్ట్ చేసి బస్ సీజ్ చేసినట్టు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

పచ్చదనంతోనే ప్రకృతి పరిరక్షణ : ఎమ్మెల్యే భూక్య మురళినాయక్







నవతెలంగాణ-మహబూబాబాద్

పచ్చదనంతోనే ప్రకృతి పరిరక్షణ అని, ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్‌టొపా ప్రారంభించారు. అనంతరం మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో, పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా జ్వరాల బారిన పడుతుండడంతో ప్రత్యే కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనరోగ్య సమస్యలు తలెత్తితే వైద్యులను సంప్రదించాలన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 36 వార్డులకు గాను ప్రతి వార్డుకు రూ.50 వేలు పారిశుధ్యం పనులకు మంజూరు చేశామని తెలిపారు. అత్యుత్త పరిశుభ్రతలో మొదటి మూడు వార్డులకు లయన్స్ క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో పారితోషకం అందజేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, కౌన్సిలర్లు సుర్జపు సోమయ్య, ఎడ్ల రమేష్, అజయ్ సారథి, నాయకులు మారినేని రఘు, గంగాధర్, శంకర్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, కమిషనర్ రవీందర్ పాల్గొన్నారు.

పచ్చదనం సామాజిక బాధ్యత : జిల్లా కలెక్టర్

గ్రామాల్లో "స్వచ్ఛదనం - పచ్చదనం" సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కురవి మండలం నేరేడ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలానికి ప్రత్యేక అధికారి చొప్పున నియమించాలన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ కార్యదర్శి, విద్య, వైద్య శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన న్యూట్రిషియన్ ఫుడ్ అందించేందుకు పక్కా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ డ్రమ్స్, టైర్లు, చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అనంతరం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌ను తనిఖీ చేసి తడిచెత్త పొడి చెత్త సేకరణపై పలు సూచనలు చేశారు. తెలంగాణ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసి తరగది గదులు, కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి పిల్లలతో మాట్లాడారు. నాణ్యమైన భోజనంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామీణ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్థానిక వైద్యాధికారిని ఓపీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి, తహసీల్దార్ సునిల్‌రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ యుగేందర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

నెల్లికుదురు : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి మరియన్న, ఎస్సై చిర్రా రమేష్ బాబు, ఎంపీడీవో బాలరాజు, తహసీల్దార్ కోడి చింతల రాజు, ఎంపీఓ బానోతు పద్మ తెలిపారు సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. గ్రామపంచాయతీ నుండి సెగ్రిడేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు డంపింగ్ యార్డ్ వద్ద తడి పొడి చెత్తను వేరుచేసి కంపోస్ట్ ఎరువు తయారు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంను నివారించాలని అన్నారు. ఎస్సై సుధా రమేష్ బాబు మాట్లాడుతూ వ్యక్తిగత డేటాను అపరిచితులకు ఇవ్వవద్దని అన్నారు. పశు వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుక్కల బెడద నివారణకు కృషి చేయాలని అన్నారు. పశు వైద్యాధికారి శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో...

స్వచ్ఛదనం- పచ్చదనం ర్యాలీలు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు ర్యాలీలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన నినాదాలు చేస్తూ ర్యాలీలు చేపట్టారు. గూడూరులో ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల జరిగే అనర్థాలపై చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది. కొల్లాపురం గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ కోమల, గూడూరులో జిల్లా జిల్లా ఎస్పీఎం కోఆర్డినేటర్ శ్రావణ్, ఎంపీడీఓ వీర స్వామి, మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్, మాజీ ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, కాంగ్రెస్ నాయకురాలు సమ్మక్క, నాయకపల్లి గ్రామంలో ఎంపీఓ సత్యనారాయణ, వివిధ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది ,అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

చిన్నగూడూరులో...

స్వచ్ఛదనం పచ్చదనంతోనే పల్లెలు శుభ్రంగా ఉంటాయని ఎంపీడీఓ రామారావు అన్నారు. మండల కేంద్రంతో పాటు విస్సంపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం అపరిశుభ్రంగా ఉన్న చెట్ల పొదలను శుభ్రం చేయించారు. మండలం లోని పది గ్రామపంచాయతీలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. మండల పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడి సిబ్బంది, ఏపీఎం పాపారావు, తిరుమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చ దనం కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి శోభన్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని మాటేడు గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగంపై అనర్థాలపై ప్రత్యేక ప్రదర్శన చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో బి వేణుమాధవ్, ఎంపీఓ వై పూర్ణచందర్‌తో కలిసి మండల ప్రత్యేక అధికారి మాట్లాడారు. ఐదు రోజుల పాటు చేపట్టే ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటే మొక్కలు తప్పనిసరిగా ఎత్తయినవి ఉండాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి నగేష్, ఆరోగ్య సిబ్బంది, ఐకెపి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం పురపాలక సంఘం కౌన్సిల్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు,పాఠశాల యాజ మాన్యం, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం స్పెషల్ ఆఫీసర్, సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ టి. కృష్ణమోహన్ రెడ్డి చేసిన పనులను పరిశీలించారు. విద్యార్థులు చేత పాఠశాల మైదానంలో మొక్కలు నాటించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది చేత కళాశాల మైదానంలో శ్రమదానం చేపట్టారు. మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, పేర్ల యమునా జంపా, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల అనిల్ మాధవి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జలీల్, కుర్ర కవితా శ్రీనివాస్, మేనేజర్ కట్టా స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, పాఠశాల పిడి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు డీపీఓ హరిప్రసాద్, ఎంపీడీఓ మంగమ్మ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 5రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు, ఆరోగ్య శాఖ, అంగనవాడీ లు,విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి జి కిషన్ నాయక్, అధికారులు ఇస్మాయిల్, సూపర్‌వైజర్ సంపూర్ణ, ఆరోగ్య, అంగనవాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

దంతాలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి బానోతు వీరన్న సోమవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2 నుంచి 9వ తేది వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అనే నినాదాలతో వాడవాడలా ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ వివేక్రమ్, ఏపీఎం దిమాకర్ రాయి, ఎంపీఓ అఫ్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శి సుజన, సీసీ గుర్రాల రమణమ్మ విష్ణు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, మల్లేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుతో రైతులకు లాభసాటి
- అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ రాజయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు



మల్బరీ సాగుతో రైతులు లాభం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని హార్టికల్చర్ జిల్లా అధికారి మరియాన్న, సెరికల్చర్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ ఆఫీసర్ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు పాము సరస్వతి జనార్థన్ మల్బరీ క్షేత్రంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్బరీ సాగు కోసం ప్రభుత్వం రూ.2లక్షల50 వేలు ఇస్తుందని, రూ.15వేలు స్టాండర్డ్‌కు ఇస్తుందని అన్నారు. నర్సరీ మొక్కలకు మెయింటెనెన్స్‌కు రూ.60వేలు అందజేస్తుందని అన్నారు. మల్బరీ సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు. మల్బరీ సాగు కోసం ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకోవాలని కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం : డాక్టర్ శృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమైనవని డాక్టర్ శృతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అమ్మాపురం గ్రామంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవంలో ఆమె మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలని తెలిపారు. గర్భిణులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో గానీ, ప్రభుత్వ హెల్త్ సెంటర్లలో గాని తగిన సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కవిత, సరోజన, అలివేలు, పద్మావతి, ఆశా వర్కర్లు ఉపేంద్ర, శ్రీలత, దీపిక, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల అవగాహన : తహసీల్దార్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్లాస్టిక్ వ్యర్థాలపై కలిగే నష్టాలను ప్రజలకు వివరించినట్లు తహసీల్దార్ కోడిచింతల రాజు, నరసింహులగూడెం ప్రత్యేక అధికారి డి యాకన్న తెలిపారు మండలంలోని బ్రాహ్మణ, కొత్తపెల్లి, నరసింహులగూడెం గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పచ్చదనం పరిశుభ్రత పనులను నిర్వహించారు. గ్రామ సభ నిర్వహించి పచ్చదనం పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలు, సీజనల్ వ్యాధులు, తదితర వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆగస్టు 5వ తేదీ నుండి ఆగస్టు 9వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉంటుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు కే అశ్విని, మణిదీప్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.85వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లా విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్కాలర్‌షిప్ రాకపోవడంతో పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేద విద్యార్థులను ఆదుకోకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేసే వరకు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుమంత్ , రాజేష్, చరణ్,ప్రిన్స్, వినయ్, చందు, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కంటి ఆస్పత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ప్రభుత్వ కంటి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాతో కలిసి పరిశీలించి, పేషంట్లతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టాక్ గదిలో ఔషధ వివరాలు పరిశీలించారు. ప్రతి ఔషధం ఈ ఔషధీ ప్రకారం పేషంట్లకు అందజేయాలని సూచించారు. మంత్రి తనిఖీ చేస్తున్న సమయంలో ఆస్పత్రిలో డాక్టర్, ఇద్దరు సిబ్బంది లేక పోవడంతో అసహనం వ్యక్తం చేశారు. డ్యూటీ టైంలో విధుల్లో లేని వారితోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం వైద్యుల, సిబ్బంది హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండెన్స్‌ను పరిశీలించారు.ఆసుపత్రి మొదటి అంతస్తు పరిశీలించి, ఖాళీగా ఉంచకుండా రోగులకు వైద్య సేవలు అందించేందుకు వినియోగించాలని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని, వారానికోసారి కలెక్టర్ కంప్లైంట్ బాక్స్‌లో అందిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలని తెలిపారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత భవనం కావడంతో వెంటనే మరమ్మతులు, కలరింగ్ చేయించేందుకు కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించాలని ఆస్పత్రి సూపరింటిండెంట్‌ను ఆదేశించారు.ఆస్పత్రిలో రోగులకు వంటలు చేసే వారు నాణ్యత పాటిస్తలేరని, వెంటనే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌కు అప్పజెప్పాలని కలెక్టర్‌కు సూచించారు. సాంకేతిక పరికరాలు, డాక్టర్ల, అసోసియేట్ ప్రొఫెసర్ల కొరతను తీర్చుటకు ఉన్నత అధికారుల దష్టికి నివేదించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కషి చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ రాష్ట్ర ఛైర్మన్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రచార కార్యదర్శి మేకల అక్షయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్‌కు విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించకుంటే సెప్టెంబర్ 5న కళాశాల ప్రాంగణంలో నిరసన చేపడుతామని హెచ్చరించారు.

11న ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సభ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈ నెల 11న కాజీపేటలో జరిగే ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సభను విజయవంతం చేయాలని వేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ నగరంలోని రైతు కూలీ సంఘ భవన్‌లో పట్టణ జేఏసీ కన్వీనర్ జీకే స్వామి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమ రామ్మూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోలీసుల కేసులు లేదా ఉద్యమకారులను అప్పటి పోలీస్ నిఘా వర్గాల రికార్డుల ఆధారంగా చేసుకుని వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులను ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం వారిని గుర్తించి తగిన న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వేదిక కోఆర్డినేటర్ అయిత నగేష్ ప్రముఖ కళాకారుడు బుల్లెట్ వెంకన్న వేదిక గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు కేడల ప్రసాద్ నాయకులు నలిగంటి చంద్రమౌళి, మోతి సింగ్, మీర్జా అంజాద్, ధర్మపురి రామారావు, ఎర్ర విజయ్, రాజేశ్వర రావు, సాంబయ్య నవీన్, ఆఫీజ్, ప్రభాకర్, శ్రీధర్, రాజు, శ్రీనివాస్, సతీష్, కొమురయ్య, జీవన్, నాగరాజు పాల్గొన్నారు.

ఇల్లంద సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రారంభమైన 75ఏండ్లు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. 1949 నుంచి 2023 వరకు చదువుకున్న ప్రతి బ్యాచ్ నుంచి కొంతమంది పూర్వ విద్యార్థులు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని సంక్రాంతి పండగ సెలవుల సమయంలో వైభవంగా నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడహక్ కమిటీకి కార్యనిర్వాహక అధ్యక్షులుగా మోడెం కుమారస్వామి, 16మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.

40వ డివిజన్‌లో స్వచదనం-పచ్చదనం

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో డివిజన్లోని ప్రజలందరూ పాల్గొని డివిజన్ అభివద్ధికి సహకరించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం డివిజన్ ఆఫీసర్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని కార్పొ రేటర్ మరుపల్ల రవి ప్రారంభించినారు.ఈ ర్యాలీ ఉర్సు సిఆర్సి భవన్ దర్గా చెట్లల గడ్డ కరీమాబాద్ శివుని గుడి కరీమాబాద్ వాటర్ ట్యాంక్ చేరుకుంది. కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ వెంకన్న, వార్డ్ ఆఫీసర్ ఎన్ శంకర్, ఏఎన్ఎం మచ్చ అనిత, సాంబే రజిత, జవాన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి చెక్కు అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన జి. రేణుక అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు దష్టికి రావడంతో సీఎం సహాయ నిధి నుంచి రూ.2లక్షల విలువ గల ఎల్ఓసీ చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చిరుబోయిన రాజు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్, మహమ్మద్ చోటు వలి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మెరుగు సోమ నరసయ్యగౌడ్ కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సోమవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ నూతన గంటి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తదనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడ్డం పోచయ్య కాలు విరగడంతో అతని పరామర్శించి మన ధైర్యం కల్పించారు.

స్నేహితుడి కుటుంబానికి మిత్రుల సాయం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వడ్లూరి సత్యం(45) ఇటీవల మతిస్థిమితం కోల్పోయి వరంగల్ రైల్వే స్టేషన్లో పట్టాలపై పడుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసినదే. స్నేహితుడి మతి పట్ల సానుభూతి తెలిపిన పదో తరగతి స్నేహితులు సత్యం కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన 10వ తరగతి స్నేహితులు ఇతర మిత్రులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అలంఖానిపేట గ్రామంలోని 10వ వార్డులో నడవలేని స్థితిలో ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రామంలో ఎంపీడీవో దయాకర్‌కు గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము కార్తీక్ వినతిపత్రం అందించారు. పూర్తిగా బురదమయంగా మారిన రోడ్డు సమస్యను పరిష్కరించాలని, రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలు ఉండడంతో రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. పలుమార్లు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన పరిష్కరించలేదని, స్వచ్ఛధనం-పచ్చదనంలోనైనా తక్షణమే రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు పక్కా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపిడిఓ, కార్యదర్శి మధును కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్, సౌరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాల విద్యార్థికి కరాటేలో గోల్డ్ మెడల్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బల్ల ఐశ్వర్యకు కరాటే చాంపియన్ షిప్-2024లో గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రంగారావు తెలిపారు. వరంగల్‌లో ఈ నెల 4వరకు జరిగిన 9వ నేషనల్ షొటో కాన్ కరాటే చాంపియన్ షిప్-2024 పోటీల్లో పసుపు బెల్టు విభాగంలో స్పారింగ్‌లో మొదటిస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించిందన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం రంగారావు, స్టాఫ్ కార్యదర్శి ఇమ్మానియేల్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ రాధిక, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు. తోపనపల్లికి చెందిన స్పార్క్ కుంగ్-ఫు ఆకాడమీ విద్యార్థిలు స్పారింగ్‌లో చెన్నబోయిన అక్షిత, సింగారపు నక్షత్ర గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు ఆకాడమీ కోచ్ గడ్డల రాజు తెలిపారు.

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర అటవి, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

వన మహోత్సవంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ. 11.69 హరిత నిధులు మంజూరు

అభివృద్ధి కార్యక్రమాలపై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, జిడబ్ల్యూఎంసీ కమిషనర్‌తో కలిసి అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అభివద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హన్మకొండ రోడ్ల భవనాల శాఖ అతిథి గహంలో నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటనలో ఆదేశించిన అభివద్ధి పనులు, జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి అధికారులతో సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.

జిడబ్ల్యు ఎంసీ ద్వారా సాధారణ నిధులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, స్మార్ట్ సిటీ మిషన్ కింద 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. కొనసాగుతున్న పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఇంకను పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ సిటీ కింద భద్రకాళి బండ్ వడ్డేపల్లి అభివద్ధి పనులను, నియోజకవర్గానికి ఒకటి చెప్పున 4 స్టేడియాల ఏర్పాటు, రంగసముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతు న్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐఆర్ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు, కొనసాగుతున్న భద్రకాళి మాడా విధుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాళోజీ కళాక్షేత్రం పనులు దాదాపు 90శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ 9న కాళోజీ నారాయణ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు అటవీ శాఖ ద్వారా రూ 11.69 హరిత నిధులు మంజూరు చేశామని, అందులో వరంగల్, హన్మకొండ జిల్లాలకు రూ 5.6 కోట్లు, ములుగు జిల్లాకు రూ 6 కోట్లు సమ్మక్క జాతరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వచదనం పచ్చదనం చివరి రోజు ఆగస్టు 9 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలు, విద్యా సంస్థల భాగస్వాములను చేసి అవెన్యూ ప్లాంటేషన్ చేసేలా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యావరణ సందర్భంగా ఆదేశించిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులకు టౌన్షిప్ లో సదుపాయాలతో ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ భూసేకరణ తదితర పనులపై సమీక్షించి వేగంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా వీలైనంత అభివద్ధి కార్యక్రమాలను మంజూరుకు చేసుకొనుటకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే, బల్దియా ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర,రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న,శైలజ, హన్మకొండ, ఆర్డీవోలు రమేష్, కుడా పిఓ అజిత్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలతో మమేకం కావాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగారాజు

నవతెలంగాణ-పర్వతగిరి



అధికారులు ప్రజలతో మమేకమై అభివద్ధికి కషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. వర్ధన్నపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కళ్యాణక్షేత్రంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటి పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, అధికారులు ప్రజలతో మమేకమై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలని ప్రతి చెట్లను పరి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ, కమిషనర్ జోనా, తహసీల్దార్, కౌన్సిలర్లు సుధీర్, రవీందర్, డీఎంసీ, ఏడీఎంసీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఇల్లందలో తహసిల్దార్ విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వెంకట రమణ, తహసిల్దార్ విజయ్ సాగర్ వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు దష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఏపీఎం వీర్ల వేణు, ఏ పీఓ నాగేష్, సిసి గోలి కొమురయ్య, ఆయా గ్రామాల అంగన్వాడీ, పాల్గొన్నారు.

పారిశుద్యం, పరిశుభ్రత పాటించాలి : డీసీవో

ప్రతీ ఒక్కరూ పారిశుద్యం, పరిశుభ్రత పాటించాలని డీసీవో, పర్వతగిరి మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచా యతీ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి హాజరై ప్లాస్టిక్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలు గురించి అందరికీ వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు, పాఠశాల విద్యార్థులకు పారిశుద్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం శంకర్‌నాయక్ స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా 5 నుండి 9 వరకు అనగా 5 రోజులు చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, హైస్కూల్ హెచ్ఎం పాక రమేష్ బాబు, ఈసీ రాజు, సిసి కాంతయ్య, పంచాయతీ కార్యదర్శి రఘు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు,వి వో లీడర్లు, వి ఓ ఏ లు మహిళా సంఘాల సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేరళ సంఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

నవతెలంగాణ-వరంగల్ డెస్క్



కేరళ రాష్ట్రంలో వయానాడ్‌లో చోటుచేసుకున్న వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ (ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాయానడ్ వరద బాధితుల సహాయక కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కేరళ రాష్టంలో ప్రకతి విలయం తాండవం సష్టిస్తుందన్నారు. వర్ష భీభత్సంతో కొండపరిచయలు విరిగి వరద తీవ్రత వల్ల అనేక గ్రామాలు మునిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లలోకి వరద చేరి అక్కడి జనంతో పాటు వాహనాలు కూడా కొట్టుకు పోయాయని తెలిపారు. ఇప్పటికి దాదాపు 360 మంది పైగా వరదల్లో కొట్టుకపోయి చనిపోయాని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి కేరళ ప్రభుత్వనికి సీపీఎం రాష్ట్ర కమిటీ ద్వారా పంపిం చిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకష్ణ, కందికొండ రాజు, నాయకులు, కలకోటి ఆనిల్, జగన్నాధం కార్తీక్, దాసరి నరేష్, ఎండీ ఫరీదా, విజయ, బిట్ర స్వప్న, నాగమణి, ఇంద్ర, లక్ష్మి పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

సాంప్రదాయ దుస్తుల్లో అలంరించిన విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ



రోజెరోజుకు కనుమరుగై అంతరించిపోతున్న మన కళలు,మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేలా, వారు పాటించేలా తల్లిదండ్రులు ప్రాతినిధ్యం వహించాలని నెక్కొండ సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకుబ్‌రెడ్డి అన్నారు. నెక్కొండలో సోమవారం సెయింట్ థెరిస్సా పాఠశాల చిన్నారులు, విద్యార్థులు పోతరాజు, శివసత్తుల వేషధారణలతో ఉపా ధ్యాయులు భోనాలతో సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబేలా నెక్కొండలో భోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. నెక్కొండలోని ప్రధాన కూడళ్లగుండా ర్యాలీ నిర్వహించి ఆట, పాటలతో చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను అలంరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యాకుబ్‌రెడ్డి మాట్లా డుతూ ఈనాటి ఆధునిక యుగంలో మన సాంప్రదాయాలను మరచిన యువత విదేశీ అలవాట్లకు లోనై మన వేషదారణ, సంస్కృతిని రూపంలేకుండా చేస్తున్నారని, మన సాంప్రదాయాలతో కలిసి ఆరోగ్య, వ్యాయమాల గురించి వివరించే చెప్పేందుకు, గుర్తుకు చేసేందుకు ప్రతియేటా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు సమాజ నడవడిక, మన సంస్కృతి పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్లా మమతారెడ్డి, ఉపాధ్యాయులు దేవేందర్, సుధాకర్, అమూల్య, అశోక్, శ్రావణి, మాధవి, మౌనిక, అనిత, సునీత, స్వప్న, పుష్పలత, లావణ్య, రచన, రమ్య, పిటీ రఘు, తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర ఆలయంలో పూజలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం శివునికి పాలాభిషేకం నిర్వహించి, పూజలు చేశారు.ఈ సందర్భంగా స్వామివారికి అన్న పూజ చేసి సుమారు 400మందికి అన్నప్రసాద వితరణ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, గుండేటి కృష్ణమూర్తి, మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠంపాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని శ్రీ పర్వతాల శివాలయంలో శ్రావణమాసం సందర్భంగా ఉదయం 6 గంటల నుండి భక్తులు పోటెత్తారు. మండలంలోని అన్ని గ్రామాలలో నుండి భక్తులు శివాలయానికి ఉదయాన్నే దర్శించి మధ్యాహ్నం వరకు జంటలవారీగా దర్శించుకున్నారు. ప్రతి నెలలో నిర్వహించే అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని వరంగల్‌కు చెందిన సిద్ధం రజిత,నరేష్ దంపతులు నిర్వహించారు. కార్యక్రమంలో పర్వతాల శివాలయం పూజారి హర్షవర్ధన్, భక్త మండలి సభ్యులు దిండి సురేష్, రవితేజ, వేణుగోపాల్, సోమేశ్వరరావు, మాడుగుల రాజు, జనార్దన్,ఆలయ సిబ్బంది కొమురయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాయలంలో శ్రావణమాస సోమవారం విశేష పంచామృతాభిషేక రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రీ ఆధర్యంలో రుద్రాభిషేక కార్యాక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హజరై పూజల్లో పాల్గొనగా ఆలయంలో శ్రావణ మాస శోభ సంతరించుకుంది. పూజల్లో మాజీ సొసైటి ఛైర్మన్ దంపతులు కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి-రుక్మిణి, గన్ను సత్యం దంపతులు, దొడ్డ కవిత, ముదినేని కమలాకర్ దంపతులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి

ఎడ్జర్లపల్లిలో జిల్లాలో రెండో కంటైనర్ ఆస్పత్రి ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టితో ఐదు మారుమూల గ్రామాల కోసం జిల్లాలో రెండో కంటైనర్ ఆసుపత్రి (అదనపు ఆరోగ్య ఉపకేంద్రం)ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం వాజేడు మండలం ఎడ్జర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రి (అదనపు ఆరోగ్య ఉపకేంద్రం)ను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ ఈ ఏజన్సీ ప్రాంతంలో ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని, ఆరోగ్య సమస్యలు వస్తే అనేక ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవతో జిల్లాలో రెండవ కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్, మందులు ఏర్పాటు చేశామని, ప్రతి రోజు ఒక ఏఎన్ఎం ఒక ఆశా వర్కర్ విధులు నిర్వర్తిస్తారని, వారానికి రెండు రోజులు డాక్టర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ పాయం రమణ, డీఎంఅండ్‌హెచ్ఓ అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి డీసీఓ సర్దార్‌సింగ్, తహశీల్దారు, ఎంపీడీవో, ప్రాజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో తునికాకు కూలీలకు బోనస్ విడుదల చేసిన మంత్రి

మండలంలోని పసర అటవీ డివిజన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఒక కోటి55లక్షల74 విలువైన చెక్కులను తునికాకు కూలీలకు బకాయి బోనస్ అందించారు. ముందుగా రేంజ్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. అనంతరం కలెక్టర్ దివాకర్ టిఎస్ మొక్కను నాటి నీళ్ల పోశారు. టీఎస్ డీఎఫ్ రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి మంగపేట, తాడువాయి మండలాలకు చెందిన 141గ్రామాల తునికాకు సేకరణ లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని వివరించారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సజన్ కుమార్ ఎంపీడీవో జవహర్ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అటవీశాఖ రేంజర్లు సిబ్బంది పాల్గొన్నారు.



సారలమ్మ పూజారి కుటుంబానికి సీతక్క పరామర్శ

తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ, కన్నెపల్లి గ్రామానికి చెందిన కాక సంపత్ సారలమ్మ పూజారి అనారోగ్యంతో ఇటీవల మతి చెందాడు. వారి కుటుంబాన్ని మంత్రి సీతక్క సందర్శించి పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలు వేసి మంత్రి శ్రద్ధాంజలి ఘటించారు. మతుడు సారలమ్మ పూజారి తల్లి, కాక అమత సీతక్కపై పడి బోరుణ విల పించారు. ఎండోమెంట్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఎవరు పూజారులు చనిపోయిన, వారి బంధువులు చనిపోయిన వారి కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సాయం అందిస్తున్నారని, కనీసం మమ్ముల పరామర్శించడానికి కూడా రాలేదని మంత్రికి చెప్పుకుంటూ రోధించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సారలమ్మ పూజారి కాక సంపత్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ అధ్యక్షులు భానుచందర్ పాల్గొన్నారు.



సంక్షేమ ప్రభుత్వమే లక్ష్యం

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించడమే తమ లక్ష్యమని పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగపేట మండలానికి వచ్చిన సీతక్క మండలంలోని కమలాపురం జడ్పీ హైస్కూల్లో హైహెచ్‌హెచ్ఎల్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పచ్చదనం స్వచ్చతపై పాఠశాలలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను సీతక్క ఇవ్వడంతోపాటు 18కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను కూడా అందజేశారు. అనంతరం మండల కేంద్రానికి చేరుకున్న సీతక్క స్థానిక విలేకరుల అభ్యర్థన మేరకు బీసీ హాస్టల్ సమీపంలోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరకు సూచించింది. అక్కడి నుండి మండలంలోని రాజుపేట గ్రామానికి వెళ్లిన సీతక్క 16 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పి శివం ఉపాద్యాయ మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీవో శ్రీకాంత్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



టీ-సాఫ్ యాప్‌పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్యనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం టీ-సాఫ్ యాప్‌పై వరంగల్ షీటీం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ మాట్లాడుతూ సైబర్ నేరాలు మహిళలపై, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల-వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలు ఈవ్‌టీజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఇలాంటి సోషల్ మీడియాల్లో అమ్మాయిలు వ్యక్తిగత ఫోటోలు వివరాలు పోస్ట్ చేయకూడదని సూచించారు. టీ-సాఫ్ యాప్ ప్రాముఖ్యత, ఉపయోగాలను వివరించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930కి ఫిర్యాదు చేయాలని, మహిళలపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే షీ టీమ్ వారికి (సెల్ నెం. వరంగల్ సిపి - 87126 85257, సీఐ-87126 85142, ఎస్సై-87126 85270) సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలని తద్వారా నేరాలు ప్రాథమిక దశలోనే నివారించ వచ్చునన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నరసింహ మూర్తి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీలత, రాజు, శ్రీధర్, షీ టీం కానిస్టేబుల్ వంశీకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌సాన్ పల్లిలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్ రావు



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ఆన్‌సాన్ పల్లి గ్రామంలో అంగన్ వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. బిడ్డకు తల్లిపాలే సురక్షితంగా, పౌష్టికాహారంగా అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే ఇతర ద్రవపదార్థాలు ఇవ్వరాదన్నారు. అనంతరం డబ్బా పాలు వద్దు.. అమ్మ పాలు ముద్దు అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ అధికారి హరిత, వైద్యాధికారి ప్రత్యూష, కార్యదర్శి వెన్నెల అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ప్రమీల, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని మెట్టుపెల్లి, బీరసాగర్ అంగన్‌వాడీ టీచర్లు దీపిక, రజితలు అన్నారు. మహదేవ్‌పూర్ ఐసిడిఎస్ పిఓ రాధిక, సూపర్‌వైజర్ నాగరాణి ఆదేశాల మేరకు మండలంలోని మెట్టుపెల్లి గ్రామంలో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు బిడ్డకు త్రాగించాలని, ఇలాగే బిడ్డకు ఆరు నెలల కాలం వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధం ఆహారాన్ని తినిపించాలన్నారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరు నెలల బాబుకు అన్నప్రాసన మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈకార్యక్రమంలో విసి మంజురుద్దీన్, గ్రామ మహిళా సంఘాల వివో, గర్భిణీలు బాలింతలు, తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

అన్నారంలో..



తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, శ్రీలత, సుశీలలు అన్నారు మహదేవ్‌పూర్ మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం మహదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రాధిక ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు బిడ్డకు త్రాగించాలని, ఇలాగే బిడ్డకు ఆరు నెలల కాలం వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధం ఆహారాన్ని తినిపించాలన్నారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరు నెలల బాబుకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో విసి కుమారస్వామి హెచ్ఎం రతన్‌సింగ్ కారోబార్ రవీందర్‌రెడ్డితో పాటు గర్భిణీలు బాలింతలు, తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఈ నెల 10, 11న ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సమావేశాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ఈనెల 10,11తేదీల్లో జరగబోయే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాల వాల్‌పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కేంద్రంలోని ఉరుసుగుట్ట ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను ఈనెల 10,11తేదీలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాహుల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాజ్ కుమార్ వంశీ సిద్ధూ వెంకట రామకష్ణ సుధీర్ కన్వీనర్ శ్రీజ అనూష మాలతి తదితరులు పాల్గొన్నారు.



శ్రావణం.. శుభప్రదం..



ప్రారంభమైన శ్రావణమాసం..
ప్రతిరోజూ ప్రత్యేకతే..
నెలరోజులూ పూజలు.. వ్రతాలు..

నవతెలంగాణ-మల్హర్‌రావు

శ్రావణం.. శుభప్రదం.. ఈ మాసం ఎంతో ప్రాముఖ్యత ఉంది. పౌర్ణ మినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలోకి సంచరించడం వల్ల శ్రావణమాసం పేరు వచ్చిందని వేదపండితులు చెబుతున్నారు. ఈ మాసం వస్తూనే పండుగలను తీసుకువస్తుంది. ఇక నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి, పొలాల అమావాస్య తదితర పండుగలు ఈమాసంలో రావడం దీని ప్రత్యేకత. ఈనెలలో మహిళలు పూజలతో ఆలయాలు కిట కిటలాడనున్నాయి.

మార్కెట్లలో సందడి..

ఈమాసంలో మార్కెట్లలో సందడి నెలకొంటుంది. నూతనవస్త్రాలు, ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తుంటారు. పల్లెల్లో, పట్టణంలోని పలు వస్త్ర దుకాణాల్లో ప్రత్యేక ఆఫర్లు ప్రకటించి వినియోగ దారులను ఆకట్టు కుంటున్నాయి. పూలు, పండ్ల వ్యాపారులకు డిమాండ్ పెరగనుంది.

సోమవారం:

ముక్కంటి ఈశ్వరునికి సోమవారం ఎంతో ప్రీతికరమైన రోజు,.శివుడికి అభిషేకం చేసి పూజలు నిర్వహిస్తే స్వామి కటాక్షాన్ని పొందవచ్చు. అర్చనలు చేసి నమస్కరిస్తే సకల పాపాలు తొలగి శుభాలు కలుగుతాయని సందర్శకుల విశ్వాసం.

మంగళవారం:

అభయమిచ్చే ఆంజనేయుడు.. సకల విఘ్నాలు తొలగించి ముందుగా పూజలందుకునే విఘ్నేశ్వరుడు. సంతాన భాగ్యాన్ని కలిగించే సుబ్రహ్మణ్యేశ్వరుడు మంగళవారం జన్మించారని పురాణాలు చెబుతున్నాయి. మంగళగౌరికి ప్రీతికరమైన రోజు ఆయా దేవతలందరిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే శుభాలు కలుగుతాయని నమ్మకం.

బుధ, గురువారాలు..

శ్రావణమాసంలో బుధవారం అయ్యప్ప స్వామికి, గురువారం రాఘవేంద్రస్వామి పూజ లతో పాటు ఉపవాస దీక్షలు చేస్తారు. రెండో శుక్రవారం 16న వరలక్ష్మీ వ్రతం చేసు కుంటారు. అలా కుదరని వారు నాలుగవ శుక్రవారం 30న ఆచరిస్తారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో శ్రీలక్ష్మీదేవికి, ఆలయాల్లో పూజలు, వ్రతాలు, సామూహిక కుంకుమ పూజలుంటాయి. స్వామి, దక్షిణమూర్తి, సాయిబాబాలకు ప్రీతికర మైన రోజులు. ఆయా దేవతలను, గురువులను దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం.

శుక్రవారం:

శ్రావణమాసంలో వచ్చే ప్రతి శుక్ర వారం ఎంతో ప్రాధాన్యం. వరలక్ష్మి వ్రతంచే వారికి శుభప్రదమైన వారం. అమ్మవారికి కుంకుమార్చనలు, ఎర్రని పూలు, అల్లిన మల్లెల మాలను సమర్పిస్తే పాపాలు తొలగి రుణవిముక్తి, లక్ష్మీ కటాక్షం, సౌభాగ్యం సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం.

శనివారం:

కలియుగదైవం శ్రీనివాసుడికి ఎంతో ప్రీతికరమైన రోజు శనివారం. ఉపవాస దీక్షలు చేప డతారు. స్వామివారికి పుష్పార్చనలు, తులసీదళాల మాలలు సమర్పిస్తారు. ప్రతి శనివారం ఇలా చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం.

కేరళ వరద బాధితులను ఆదుకుందాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్



కేరళ ప్రకతి వరద బీభత్సం వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు కరీమాబాద్ సీపీఐ(ఎం) పార్టీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో షాపుల్లో తిరుగుతూ సహాయనిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి మాట్లా డుతూ కేరళ వయనాడులో వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల కేరళ రాష్ట్రం అల్లాకల్లోల మైందన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, అప్పాజీ, వాణి, ఇస్మాయిల్, యాకూబ్‌పాషా, శ్రీను, లక్ష్మి, మురళి, ఉపేందర్, మెహబూబ్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని అంబట్ పల్లి, పెద్దంపేట గ్రామ విద్యుత్ వినియోగదారులకు నేడు మంగళవారం 33 కేవీ లైను మరమ్మత్తుల దష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని మహదేవ్‌పూర్ విద్యుత్తు ఎఈ శ్రీకాంత్ సోమవారం ప్రకటనలో తెలిపారు.

గిరిజన హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేటలోని గిరిజన హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిజన హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. హాస్టల్ ఆవరణలో గడ్డి పెరిగి ప్రమాదకరరరంగా మారిందని, పాములు, తేళ్లతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో సరైన బాత్‌రూంలు లేవని, నల్లాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబందిత అధికారులు స్పందించి గిరిజన హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, రామ్, రాజు పాల్గొన్నారు.





మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు

ఘన సన్మానం

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మండల ప్రజా పరిషత్ పరిధిలో ఎంపీటీసీ పదవీకాలం ముగిసిన సందర్భంగా స్థానిక మాజీ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌కు ఘనంగా సన్మానిం చారు. సోమవారం ఉగ్గంపల్లి తన స్వగృహంలో ఎమ్మెల్యేను ఎంపీపీ గుగు లోతు అరుణ రాంబాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రెడ్యానాయక్ తన పదవి కాలంలో ఎంపీటీసీలకు పదవి అవకాశం కల్పించి ఐదేళ్లు పరిపాలించే విధంగా సహకరించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కృషికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీ గాదే అశోకరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి రఘురాం, మాజీ ఎంపీటీసీలు భాస్కర్, జంకి నారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎండి అయుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



సద్వినియోగం చేసుకోవాలి

మునిగల వీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

కాంప్లెక్స్ హెచ్‌ఎం స్వప్న

నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పునాదులైన ప్రాథమిక నైపుణ్యాలను పెం పొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఉపాధ్యాయులు సద్విని యోగం చేసుకోవాలని మునిగిలవేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం స్వప్న అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠ శాలలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్‌లకు నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే ప్రాథ మిక స్థాయిలోనే ప్రతిభ కనబర్చాలని అన్నారు. నవంబర్‌లో విద్యార్థులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే నిర్వహించను న్నారని, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందింపజేసి పరీక్షకు సంసిద్ధులు చే యాలని అన్నారు. అనంతరం ఆర్పీలకు ఈవీఎస్, గణితం, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు లింగమూర్తి, రాజు, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, మండల ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సుధాకర్, సీఆర్పీలు భాస్కరరావు, రవి, వీరస్వామి కవిత, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ నెల్లికుదురు మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

టీపీటీఎఫ్ నెల్లికుదురు మండల కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం సోమవారం తెలిపారు. టి పి టిఎఫ్ నెలికుదురు మండల కమిటీ ఎన్నికల అధికారి బలాష్టి రమేష్ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా వై యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా సంఘ శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్‌గా ఏ వెంకటేశ్వర్లు, జంపాల రాజుని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతు ఇటీవల బదిలీల్లో అనధికారికంగా చేసిన టీచర్ పోస్టుల రేషనలైజేషన్ కారణంగా పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడిందని అన్నారు. విద్యార్థులు ఎక్కువ ఉన్న చోట టీచర్లు లేకపోవడం, టీచర్ల సర్దుబాటుకు కూడా అవకాశం లేకుండా ఉండడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతుం దని అన్నారు. బోధనావసరాలు తీర్చకుండా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని ముఖ్యమంత్రి బాధను వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందిని నియమించకుండా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పాఠశాలల్లో ఎలా చేపట్టాలని ప్రశ్నించారు. ఉపా ధ్యాయులు హరీష్, రాజు ,రవి ,మధుబాబు, పద్మావతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో బహిరంగ సభలో ఎస్సీ డిక్లరేషన్‌కనుగుణంగా నిధులు కేటాయించాలని డిమాండ్ ఎస్సీ డిక్లరే షన్ లో ఇచ్చిన ప్రధాన హామీలాంటిని నెరవేర్చాలని కోరుతూ సోమవారం ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గూడూరు డిప్యూటీ తాసిల్దార్ కోమలకు వినతి పత్రం అందజేశారు. ఇచ్చిన ప్రధాన హామీలన్నీ నెరవేర్చాలి ఎస్సీ కార్పొరే షన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు సంవత్సరానికి రూ.1000 కోట్లు మంజూరు చేయాలని, పలు డిమాండ్స్ తో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షు డు నల్గొండ అనిల్, బోడ వెంకన్న, బిజెపి మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, బీజేపీ జిల్లా నాయకులు మెరిడ్డి సురేందర్, మెరుగు మల్లయ్య, రసమల్ల వెంకన్న ,చిలుపురి రాజు, వడ్లకొండ యాకయ్య, కోరే అనిల్, సర్దార్ భారత్, భాస్కర్ నాయక్ ,ముత్యం సురేష్, తదితరులు పాల్గొన్నారు .

వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-గార్ల



డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా,వాంతులు,విరేచనాలు వం టి ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణం ఈగలు, దోమలు అని అవి లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ప్రభుత్వ వైద్యులు రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. మండలంలోని రాం పురం గ్రామంలో సోమవారం ముల్క నూరు పీహెచ్‌సీ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌జాదవ్ మాట్లాడుతూ పరిసరాలలో నీటి నిల్వలు లేకుండ,దోమలు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. విషజ్వరాలతో బాధపడుతున్న 12మంది రోగుల నుండి రక్త నమూనాలు సేకరించి, సిజనల్ వ్యాధులతో బా ధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్, గ్రామ పెద్దలు కె. జగదీష్, బాధవత్ రవి, రామగిరి శ్రీను, వైద్య సిబ్బంది సక్కుబాయి, ఇస్మాయిల్, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, రత్నాకర్, లలిత, రజిత,నందిని,దివ్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డీఈఓను తక్షణమే తొలగించాలి : యూటీఎఫ్

టీఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శి వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్



ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయా లని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న, జిల్లా కోశాధికారి కొండు నాగమల్లయ్య డిమాండ్ చే శారు. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన సమ యంలో డీఈఓను సస్పెండ్ చేయాలని కోరుతూ ఉ పాధ్యాయులు కరపత్రాలను ఆవిష్కరించారు. అనం తరం వారు మాట్లాడుతూ.. ఉపాధ్యా యుల పదోన్న తుల విషయంలో సీనియారిటీ లిస్టును ఇష్టా రీతిలో తయారుచేసి, అర్హులైన ఉపాధ్యా యులకు అన్యా యం చేశారని ఆరోపించారు. డీఈవో కార్యా లయం లో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీనీ ఉపాధ్యాయు లను అక్రమ డిప్యూటేషన్ పేరుతో పని చేయిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈవో చర్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఆ యనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు. టీపీటీఎఫ్ జిల్లానాయకులు సోమారపు ఐలయ్య, మండల కార్యదర్శి చంద్ర గిరి ప్రభాకర్, ఉపాధ్యా యులు నరేష్, చిరంజీవి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : విద్యార్థులకు విద్యను అందిం చాల్సిన ఉపాధ్యాయులను డిప్యుటేషన్ పేరుతో ఉ పాధ్యాయులను క్లర్క్‌గా పని చేపిస్తున్న డీఈఓను తొ లగించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సం బంధిత కరపత్రాలను మండల అధ్యక్షుడు చైతన్య అధ్యక్షతన సోమవారం ఆవిష్కరించారు. ఆగస్టు 7న మహబూబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖలో ఉ పాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ రద్దు చేసి అసమర్థ డీఈఓను తొలగించాలని డిమాండ్ చేశారు. ఉపా ధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన నేర్పిం చాల్సిన ఉపాధ్యాయులను తప్పుదారి పట్టిస్తూ డిప్రెషన్ పేరుతో తన ఇష్టం వచ్చినట్లుగా ఆఫీ సులలో ఉపా ధ్యాయులను పని చేయించుకోవడం సరైనది కాదని అన్నారు. కంప్లెక్స్ హెడ్ మాస్టర్ జీవన్,నాయకులు శేఖర్, జనార్ధన్, రాజయ్య, సునీత, రాజన్న, భాస్కర్, రామచంద్రయ్య, కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు

గునిగంటి మోహన్ గౌడ్

నవతెలంగాణ- దంతాలపల్లి



మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకుల పటా నికి పూలమాలవేసి సంఘం జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు గునిగంటి మోహన్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ ఆగస్టు రెండు నుంచి 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వరకు జరుగు గీతన్నాల చైతన్య యాత్రలను మహబూబాబాద్ జిల్లాలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తాటి చెట్లు ఎక్కుతున్న కల్లు గీత కార్మికులకు అందరికీ తక్షణమే సేఫ్టీ మేకులు ఇవ్వాలని, అలాగే టూ వీలర్ బైక్లు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత వత్తి చేస్తున్న గీత కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. గీత కార్మికులకు ఇబ్బందిగా ఉన్న మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని మోహన్ గౌడ్ కోరారు. సర్వాయి పాపన్న విగ్రహం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. తాటి చెట్ల పైనుండి పాడిన బాధితులకు కల్లు గీత కార్పొరేషన్ నుండి ఇస్తున్న రూ.15 వేల నుండి రూ.25 వేలకు అలాగే మరణించిన కార్మికులకు ఇస్తున్న రూ.25వేల నుండి రూ.50 వేలకు పెంచాలని కోరారు. సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గుండగాని లింగయ్య, రాష్ట్ర సభ్యులు తండా చిన్న రాములు, వెంకన్న, కందుకూరి యాదగిరి, చీకటి ఉప్పలయ్య, వెంకన్న వెంకట్ నారాయణ, వీరయ్య ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటుగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యా ర్థులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారిగా నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంఈవో రాము తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

పెద్దవంగర మండల కేంద్రంలో సైడు కాలువ నిర్మాణ పనులను మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ 15 ఫైనాన్స్ నెలల నుండి సైడు కాలువల నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. తన ఐదేళ్ల పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. తనకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, మాజీ ఉప సర్పంచ్ శ్రీరాం పురుషోత్తం, నిమ్మల శ్రీనివాస్, గద్దల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, నిమ్మల నివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, చిలుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సత్తార్ మియా వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

మండలం లో సీపీఐ(ఎం) పార్టీ నిర్మాతలలో ప్రముఖులు, సీనియర్ నాయకులు షేక్ సత్తార్ మియా ఏడవ వర్ధంతి సభను స్థానిక మంగపతి రావు భవనంలో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం మైనార్టీ వర్గం లో జన్మించిన సత్తార్ మియా సాధారణ పేద రైతు అయినప్పటికీ నమ్మిన కమ్యూనిస్టు సిద్ధంగా ప్రకారం తుదిశ్వాస వరకూ ఎర్ర జెండాను వదిలి పెట్టలేదన్నారు. సీపీఐ(ఎం) అగ్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య ౹ ఆదర్శంగా తీసుకొని రోడ్డు సౌకర్యాలు కూడా సక్రమంగా లేని మండలంలోని వివిధ మారుమూల గ్రామాలలో సైకిల్ పైనే తిరుగుతూ రైతు లు,వ్యవసాయ కూలీ సమస్యల పరిష్కారానికి, అహర్నిశలు కృషి చేశాడని సత్తార్ మియా సేవలను కొనియాడారు. సీపీఐ(ఎం) మండల ప్రముఖులు అమరులు ఐతపు మంగపతిరావు, అలవాల సుభద్రమ్మ ఇతర నాయకులతో కలిసి పార్టీని అన్ని గ్రామాలలో విస్తరించేందుకు కృషి చేశారని అన్నారు. అంతటి మహనీయుడు గా నిలిచిన సత్తార్ మియా వర్ధంతి సభకు పార్టీ అన్ని స్థాయిలో ఉన్న నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సత్తార్ మియాకు ఘనమైన నివాళులు అర్పించాలని కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగానికి భంగం....

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీం ఇచ్చిన తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతీసే విధంగా ఉందని ఇది సుప్రీం తీర్పు కాదు మోడీ తీర్పు అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ లో మాలమహానాడు ఆద్వర్యంలో మహబూబాబాద్ లో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్, జాతీయ కార్య దర్శి అశోద భాస్కర్ మాట్లాడారు. రాజ్యాదికారానికి దూరంగా ఉంచేందుకె దేశవ్యాప్తంగా దళితుల మద్య చిచ్చు పెడుతున్నారన్నారు. తీర్పు ప్రతులు చదవకుండానే,లీగల్ ఒపినీయన్ తీసుకోకుండానె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంత అత్యుత్సాహం ఎందుకు అను ప్రశ్నించారు. అగస్టు 7,8,9 తేదీలల్లో ఢిల్లీలో జరిగే దీక్షలకు తరలి రావాలి. అన్నారు ఈకార్యక్రమంలో నాయకులు గుండాల బిక్షం,బెజ్జం రమేష్,చీపురు యాకయ్య, కారం ప్రశాంత్, దాసరి యాకయ్య, చంద అనిల్, చెదల యాకంతం, బొడ్డు అశోక్, చంద శ్రీనివాస్, గండమళ్ళ జాని, బాణాల సంజీవ, బేతమళ్ళ సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం తొర్రూరు లో బీజేపీ ఎస్సీ మోర్చా ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్య క్షుడు మంగళపళ్ళి యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం అధిక నిధులు కేటాయించాలని, ఎస్సీ ఉప కులాలైన మాల, మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి 750కోట్లు కేటాయించాలని , అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతీ కుటుంబానికి 12లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రతీ ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్ల నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎస్సీ యువత కు స్వయం ఉపాధి కై సబ్సిడీ రుణాలకు ఒక్కో సంవత్సరానికి 1000కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కారుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కిన్నెర యాదగిరి, మూల శేఖర్,గట్టు రాంబాబు,గంధం రాజు, గట్ల భరత్, రాయపురం రాజకుమార్,చలపతీ రాజ్,నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, నూకల నవీన్, తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శివ, భూక్యా నాగేష్, కె.రాంమ్మూర్తి, బబ్లూ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు గోశాలను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

ప్రముఖ వైద్యులు కుందూరు రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీ నరసింహారావు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని గోశాలను అభివద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలిసి రావాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక గోశాల ఆవరణలో నూతన అధ్యక్షుడుగా కుమారస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులు గా కర్ర అశోక్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం హడా కమిటీ అధ్యక్షులు తమ్మెర విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈమధ్య కొన్ని పరిస్థితుల వల్ల సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలతో, కుంటుపడే దశలో ప్రస్తుత పాలకవర్గం కాల పరిమితి ముగిసి నందున, కొత్త కమిటీని ఎంపిక చేసే బాధ్యతగా సర్వసభ్య సమావేశంలో అడ హక్ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ నూతన కమిటీని నియ మించాలని కోరారు. అడ హక్ కమిటీ సభ్యులుగా తమ్మెర విశ్వేశ్వరరావు, అనుమాండ్ల మోహన్ రెడ్డి, ప్రతాపని వెంకటేశ్వర్లు, పొద్దుటూరు గౌరీ శంకర్, గోపారపు రామ ఉపేందర్, చిడిరాల వీరన్నలను నియమించినట్టు తెలిపారు. ఈ కమిటీ మూడుసార్లు సమావేశం అయి నూతన అధ్యక్షులుగా డి. కుమారస్వామిని, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కర్ర అశోక్ రెడ్డిని నియమించామని అన్నారు. ఆగస్టు చివరికల్లా రెండు కమిటీలను ఏర్పాటు చేసి, సెప్టెంబరు మొదటి వారంలో నూతన పాలక మండళ్లను ప్రమాణస్వీకారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పూర్వపు కమిటీ బాధ్యులు, గోశాల వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి రాజలింగం, చలువది సత్యనారాయణ, మచ్చ సురేష్, ఆర్‌పి సింగ్, అనుమాండ్ల మోహన్ రెడ్డి, ప్రతాపని వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు గౌరీ శంకర్, తమ్మెర వీరభద్ర రావు, నల్ల కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

సోమవారం మండలలో ఉన్న అన్ని గ్రామాల్లో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమం ఈనెల9వ తేదీ వరకు విజయవంతం చేయాలని ఎంపీఓ జి.హరిప్రసాద్ అన్నారు. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. మండలంలో ఉన్న అన్ని గ్రామంలో స్వచ్ఛతనం పచ్చదనం అనే కార్యక్రమంలో ఐదు రోజులపాటు ఒక యు ద్ధంలో కొనసాగించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రా మంలో మొక్కలు నాటే కార్యక్రమం, ఇంటి స్థలంలో, కమ్యూనిటీ స్థలాల్లో మొక్కలు అధికంగా నాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని గ్రామస్తులకు అవగాహన చేపట్టేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వీరనాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ జయశ్రీ, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీకాంత్, ముఖేష్, లేదా రాజేశ్వర్, ప్రజా ప్రతినిధులు గుజ్జునూరి బాబురావు, చిన్నాలకట్టయ్య,



ఎండి భాష, ఒర్రె కవిత, అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్లు జీపీ కార్మిక మధు, దర్శనం రాము, సిబ్బంది రాములు తదితరులు పాల్గొన్నారు.